www.vaarthavedhikasurya.com
PRGI.NO:- TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

| యాదాద్రి భువనగిరి YADADRI BHUVANAGIRI | సంపుటి: 1 VOLUME : 1 | సంచిక: 307 ISSUE : 307 | శుక్రవారం, 3 ఏప్రిల్, 2026 FRIDAY, APRIL 3, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి EDITOR : POLOJU SRINIVASA CHARY | పేజీలు: 8 PAGES : 8 | వెల: 5-00 RS : 5-00 |
|---|---|---|---|---|---|---|

## ఆర్టెమిస్-2 ప్రయోగం విజయవంతం

- నలుగురు వ్యోమగాములతో.. నిప్పులు చిమ్ముతూ
- జాబిల్లి దిశగా దూసుకుపోయిన నాసా రాకెట్

2 లో..



# సంక్షేమం, అభివృద్ధిలో రాజీలేదు

- ప్రజల జీవితాల్లో మార్పుకోసమే 'ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక' ప్రారంభం
- ఇది సాధారణ కార్యక్రమం కాదు.. ఒక దీక్ష
- గ్రామ సభలకు సీఎం రేవంత్ సందేశం
- అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి
- అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశం
- ఫ్యూచర్ సిటీలో సీఎం రేవంత్ పర్యటన

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-ఏప్రిల్ 2:

సంక్షేమం, అభివృద్ధి విషయంలో రాజీ పడకుండా ప్రభుత్వం పని చేస్తోందని, పాలకులం కాదు.. సేవకులం అనే భావనతో ప్రజల ఆకాంక్షలు, అవసరాలే కేంద్ర బిందువుగా నిత్యం శ్రమిస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక-99 రోజుల కార్యాచరణలో భాగంగా రాష్ట్రమంతటా గురువారం జరిగిన గ్రామసభలకు సీఎం సందేశం అందించారు. 'ప్రజా ప్రభుత్వం బాధ్యతలు స్వీకరించి రెండేళ్ల 3 నెలలు పూర్తయింది. ఆర్థిక సవాళ్లను అధిగమిస్తూ ప్రజల మేలు, సామాజిక బాధ్యత, రాష్ట్ర భవిష్యత్తు దృష్టిలో పెట్టుకున్నాం. ఉప ఎన్నికలు, పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో మీరిచ్చిన విజయాలు మా బాధ్యతను పెంచాయి' అని పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలతో ప్రజల జీవితాల్లో స్పష్టమైన మార్పు తేవాలన్నదే తమ సంకల్పమని, ఆ ఉద్దేశంతోనే మిగతా 2లో..




## గ్యారంటీలపై సందేహాలుంటే తెలంగాణకు రండి

- అమలు తీరును ప్రత్యక్షంగా చూపిస్తాం
- కేరళ సీఎంకు రేవంత్‌రెడ్డి ఆహ్వానం
- మోదీ, విజయన్ రాజకీయ అన్నదమ్ములే
- అవినీతిలో విజయన్, కేసీఆర్ ఒక్కటే
- కేంద్రం నిధులు మోదీ కరుణ కాదు

మ్యానిఫెస్టో విడుదల సందర్భంగా వ్యాఖ్యలు

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-ఏప్రిల్ 2:

కేరళ యూడీఎఫ్ ప్రకటించిన 5 గ్యారంటీలపై విమర్శలు చేస్తున్న వాళ్లు అవి ఎలా అమలవుతాయో తెలుసుకోవాలంటే తెలంగాణకు రావాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. కాంగ్రెస్ పాలనలో తెలంగాణలో అమలవుతున్న పథకాలను ప్రత్యక్షంగా చూసి.. తమ ట్రాక్ రికార్డు పరిశీలించుకోవచ్చన్నారు. కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్, మంత్రులు తెలంగాకు వస్తే తాము గ్యారెంటీలను ఎలా అమలు చేస్తున్నామో ప్రత్యక్షంగా చూపిస్తామంటూ ఆహ్వానించారు. కేరళలో పినరయి విజయన్ పాలన ముగిసిందని, ఇక యూడీఎఫ్ స్వర్ణయుగం మొదలు కానుందని ధీమా వ్యక్తం చేశారు. కేరళ రాష్ట్రం కొచ్చిలో గురువారం యూడీఎఫ్ ఎన్నికల మేనిఫెస్టోను సీఎం రేవంత్‌రెడ్డి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రధాని మోదీ, పినరయి విజయన్‌లను రాజకీయ సోదరులుగా పోల్చారు. ఒకరు ఢిల్లీని పాలిస్తుంటే.. మరొకరు కేరళను పాలిస్తున్నారన్నారు. దేవుడి సొంత భూమి కేరళలో దేవుడి ఆస్తికి రక్షణ లేకుండా పోయిందని శబరిమల బంగారం దారి మళ్లింపు ఘటనను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. అవినీతి, అసమర్థ, కుటుంబ పాలన విషయంలో మిగతా 2లో..



## గ్రూప్-1 నియామకాలు సక్రమమే

- తేల్చిచెప్పిన సర్వోన్నత న్యాయస్థానం
- టీజీపీఎస్సీ మూల్యాంకన విధానం సరిగానే ఉంది
- హైకోర్టు డివిజన్ బెంచ్ తీర్పులో కలుగజేసుకోలేం
- జస్టిస్ విక్రమ్‌నాథ్ నేతృత్వంలోని ధర్మాసనం తీర్పు

న్యూఢిల్లీ: తెలంగాణ గ్రూప్-1 నియామక ప్రక్రియపై నెలకొన్న న్యాయపరమైన సందిగ్ధతకు సర్వోన్నత న్యాయస్థానం తుది తీర్పుతో తెరపడింది. టీజీపీఎస్సీ చేపట్టిన 563 పోస్టుల నియామక ప్రక్రియ చట్టబద్ధమేనని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఈ నియామకాలను సవాలు చేస్తూ దాఖలైన స్పెషల్ లీవ్ పిటిషన్లను ధర్మాసనం కొట్టివేసింది. హైకోర్టు డివిజన్ బెంచ్ ఇచ్చిన తీర్పులో జోక్యం చేసుకోవడానికి నిరాకరించింది. మెయిన్స్ సమాధాన పత్రాల మూల్యాంకనంలో కమిషన్ అనుసరించిన 'ట్రిపుల్ వాల్యుయేషన్' విధానాన్ని ధర్మాసనం సమర్థించింది. అభ్యర్థుల ఎంపికలో పారదర్శకతను పాటించామని, గోప్యత కోసమే బార్ కోడ్ నిబంధనల్లో కొన్ని మార్పులు చేశామని కమిషన్ చేసిన వాదనతో న్యాయస్థానం ఏకీభవించింది. "నియామక ప్రక్రియలో రాజ్యాంగబద్ధ సంస్థ అనుసరించిన విచక్షణను తప్పుబట్టలేం. హైకోర్టు ఇప్పటికే అన్ని అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి తీర్పు వెలువరించినందున, మరోమారు ఇందులో జోక్యం చేసుకోవాల్సిన మిగతా 2లో..

## 'భూభారతి'తో భూ సమస్యలు పరిష్కారం




- పక్కా ఆధారాలతో ఆస్తుల రిజిస్ట్రేషన్లు.. కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పనిలేదు
- ప్రతి జిల్లాలోని 70 గ్రామాల్లో పూర్తిస్థాయి సర్వే
- సాదాబైనామాల సమస్యలకు మోక్షం కల్పిస్తాం
- టెర్రరిస్టుల్లా బీఆర్ఎస్ నేతలు
- పదేళ్ల రాష్ట్రాన్ని దోచుకున్నారు: మంత్రి పొంగులేటి

ఆమనగల్లు, (వార్త వేదిక సూర్య)-ఏప్రిల్ 2:

రాష్ట్రంలో రెవెన్యూ సంస్కరణలలో భాగంగా ప్రజలకు పారదర్శక సేవలు అందించేందుకు, భవిష్యత్‌లో భూ సమస్యలు తలెత్తకుండా శాశ్వత పరిష్కారం చూపే దిశగా సమీకృత భూ భారతి పోర్టల్‌ను తీసుకువచ్చినట్లు రెవెన్యూ శాఖ, హౌసింగ్, పౌరసంబంధాలశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ కొత్త విధానంలో భూ సర్వే, రిజిస్ట్రేషన్ విభాగాలను ఒకే గొడుగు కిందకు తీసుకువస్తున్నామన్నారు. భూముల రిజిస్ట్రేషన్ సమయంలోనే సర్వే నెంబర్‌కు సబంధించి భూదార్ నంబర్ ఇవ్వడంతో పాటు సరిహద్దులు, పక్కా కొలతలతో కూడిన మ్యాప్‌లను డాక్యుమెంట్‌తో పాటు అందించనున్నట్లు పేర్కొన్నారు. పక్కా ఆధారాలతోనే ఆస్తులను రిజిస్ట్రేషన్ చేయనున్నట్లు తెలిపారు. గురువారం రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు మునిసిపాలిటి పరిధిలోని విఠాయిపల్లి గ్రామంలో ప్రయోగాత్మకంగా చేపట్టిన సమీకృత భూ భారతి పోర్టల్‌ను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో మంత్రి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో రెవెన్యూశాఖలో విప్లవాత్మక మార్పులు తీసుకువస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో రైతుల భూములకు భద్రత, భరోసా కల్పించేలా భూ భారతి చట్టాన్ని పటిష్ఠంగా అమలు చేస్తామని చెప్పారు. భూములు అమ్ముకున్న, కొనుగోలు చేసిన రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఈ పోర్టల్‌ను రూపొందించినట్లు తెలిపారు. రాష్ట్రంలో ఇకపై ఏ రైతు రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరగకుండా భూ భారతి పోర్టల్‌ను తెచ్చామన్నారు. మిగతా 2లో..



## 2047-విజన్‌తో రాష్ట్రాన్ని దేశంలోనే నం.1 చేస్తాం

- ఇదే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంకల్పం
- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు

మహేశ్వరం, (వార్త వేదిక సూర్య)-ఏప్రిల్ 2:

2047-విజన్‌తో రాష్ట్రాన్ని దేశంలోనే మొదటి స్థానంలో నిలపాలన్నదే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంకల్పమని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అన్నారు.

## నేటి నుంచి మహేశ్ గౌడ్ జిల్లాల పర్యటన




హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-ఏప్రిల్ 2:

టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ శుక్రవారం నుంచి రెండు రోజుల పాటు జిల్లాల్లో పర్యటించనున్నారు. కొత్తగా ఏర్పాటైన డీసీసీ కార్యవర్గ సమావేశాల్లో పాల్గొనేందుకు మహేశ్ గౌడ్.. జిల్లాల పర్యటనను గతంలోనే ప్రారంభించిన సంగతి తెలిసిందే. అయితే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల మిగతా 2లో..


## ఈ విజయానికి మీరే స్ఫూర్తి

- కరీంనగర్ కార్పొరేషన్‌లో బీజేపీ గెలుపుపై ప్రధాని మోదీతో కేంద్ర మంత్రి బండి సంజయ్



హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-ఏప్రిల్ 2:

కరీంనగర్ కార్పొరేషన్‌ను బీజేపీ కైవసం చేసుకోవడంపై ప్రధాని మోదీ సంతోషం వ్యక్తం చేశారు. స్థానిక ఎంపీ, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌ని ప్రత్యేకంగా అభినందించారు. సంజయ్ గురువారం మోదీని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. పార్టీ చరిత్రలో తొలిసారిగా కరీంనగర్ కార్పొరేషన్‌పై కాషాయ జెండా ఎగురవేసిన వైనాన్ని సంజయ్ మోదీకి వివరించారు. 'ఈ విజయానికి మీరే స్ఫూర్తి' అని ప్రధానికి తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో కేంద్ర నిధులు, అభివృద్ధి నినాదంతోనే ప్రజల్లోకి వెళ్లామని మిగతా 2లో..



## 16 నుంచి మళ్లీ పార్లమెంట్ సమావేశాలు

- మూడు రోజుల పాటు నిర్వహణ
- మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టే అవకాశం
- ఆగమేఘాలపై మహిళా బిల్లు ఎందుకు పెడుతున్నారు: కాంగ్రెస్

2 లో..

## ఇది ప్రజా ప్రభుత్వమా.. ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీయా?



- సూల్ యూనిఫామ్స్ కుట్టే 105కోట్ల ఆర్డర్‌ను వెనకి తీసుకోవడంలోని ఆంతర్యం ఏమిటి?
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిలదీత

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-ఏప్రిల్ 2:

రాష్ట్రంలో కొనసాగుతున్నదని ప్రజా ప్రభుత్వమా? లేక ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీయా? అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ తారక రామారావు ప్రశ్నించారు. ప్రజాపాలన అంటే ప్రభుత్వ సంస్థలను నిర్వీర్యం చేస్తూ ప్రైవేట్‌కు వత్తాసు పలుకడమేనా అని నిలదీశారు. టెసోకు స్కూల్ యూనిఫామ్‌లు కుట్టే ఆర్డర్లు రద్దు చేసి ప్రైవేట్ కంపెనీలకు ఇచ్చి రేవంత్ సరార్ చేనేత సంఘాల కార్మికుల పొట్టకొడుతున్నదని గురువారం ఎక్స్ వేదికగా కేటీఆర్ మండిపడ్డారు. రూ.105 కోట్ల విలువైన సూల్ యూనిఫామ్స్ కుట్టే ఆర్డర్‌ను వెనకి తీసుకోవడంలోని ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. సంక్షేమ శాఖ నుంచి మిగతా 2లో..

సంపుటి: 1 సంచిక: 307 వార్త వేదిక సూర్య || శుక్రవారం, 3 ఏప్రిల్, 2026 ||

# సంక్షేమం, అభివృద్ధిలో రాజీలేదు





(మొదటి పేజీ తరువాయి)

'ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక' కార్యక్రమాన్ని ప్రారంభించామని, మార్చి 6 నుంచి 99 రోజులపాటు, గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు అన్ని శాఖల సమన్వయంతో ఈ కార్యక్రమం ఉద్యమంలా సాగాలని ఆకాంక్షించారు. ''ఇది ఒక సాధారణ కార్యక్రమం కాదు.. ఒక దీక్ష. నాలుగు కోట్ల ప్రజలు ఒక్కటై.. దేశానికి, ప్రపంచానికి ఆదర్శంగా ఎదగాలి. ఇదే నా కల. ఆ కలను సాకారం చేయడంలో ప్రతి తెలంగాణ బిడ్డ భాగస్వామికావాలి. అందుకు మీ సహకారా న్ని కోరుతున్నా' అని ఆ సందేశంలో పేర్కొన్నారు.

### అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

ఫ్యూచర్ సిటీలో జరుగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన ఫ్యూచర్ సిటీలో పర్యటించారు. స్కిల్ యూనివర్శిటీ భవనా నిర్మాణ పనులతో పాటు ఫ్యూచర్ సిటీ డెవల్‌పమెంట్ ఆథార్టీ భవన సముదాయ పనులను గంటకుపైగా పరిశీలించారు. కేరళ నుంచి హైదరాబాద్ వచ్చిన సీఎం నేరుగా ఫ్యూచర్ సిటీకి వచ్చారు. వెంట రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, టీజీఐఐసీ, ఫ్యూచర్ సిటీ ఎండీ శశాంక్, జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబుతో కలిసి ఇక్కడ జరుగుతున్న పనులను పరిశీలించారు. రావిర్యాల ఓఆర్‌ఆర్ జంక్షన్ నుంచి ఫ్యూచర్ సిటీ మీదుగా రీజినల్ రింగురోడ్డు వరకు నిర్మిస్తున్న 100 మీటర్ల వెడల్పుతో గ్రీన్‌ఫీల్డ్ రోడ్డు నిర్మాణ పనులపై ఆరా తీశారు. పనులు ఎంత వరకు వచ్చాయి? భూసేకరణ ఇబ్బందులు ఏమైనా ఉన్నాయా? అనే విషయాల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. నిర్మాణాల్లో నాణ్యత లోపించకుండా చూడాలని ఆదేశించారు. స్కిల్ యూనివర్శిటీ పనుల్లో వేగం పెంచాలన్నారు. వివిధ పనులకు సంబంధించి అధికారులతో సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర ఇంధన శాఖ ప్రత్యేక కార్యదర్శి నవీన్ మిట్టల్, ట్రాన్స్ సీఎండీ క్రిష్ణభాస్కర్ ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

### గ్యారంటీలపై సందేహాలుంటేతెలంగాణకు రండి

పినరయి విజయన్, కేసీఆర్‌లకు దగ్గర పోలికలు ఉన్నాయని రేవంత్ అన్నారు. 2014 నుంచి దాదాపు పదేళ్ల పాటు తెలంగాణను కేసీఆర్ పాలిస్తే పదేళ్లుగా కేరళలో విజయన్ పరిపాలిస్తున్నారని చెప్పారు. 2023 ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు కేసీఆర్‌ను గద్దె దించినట్లుగానే ఈ ఎన్నికల్లో కేరళ ప్రజలు విజయన్‌ను గద్దె దింపుతారని విశ్వాసం వ్యక్తం చేశారు. ''పో మోనే విజయా'' డైలాగ్‌పై మీడియా అడిగిన ప్రశ్నకు రేవంత్ స్పందిస్తూ, విజయన్ తమకు రాజకీయ ప్రత్యర్థి అని, విమర్శ చేయకుండా ఎలా ఉంటామని బదులిచ్చారు. అవినీతి నియంత్రణ, పన్ను వసూళ్లలో లీకేజీలను అరికట్టడం, కేంద్ర పథకాలను వినియోగించుకోవడం, కేంద్రం నుంచి రాష్ట్రాలకు రావాల్సిన నిధులను రాబట్టుకోవడం తమ ప్రాధాన్య అంశాలని సీఎం రేవంత్ చెప్పారు. కేంద్రం రాష్ట్రాలకు ఇచ్చే నిధులు ఏమీ ప్రధాని మోదీ కరుణ చూపడంతో వచ్చేవి కావని, అవి రాష్ట్రాల ప్రజల హక్కు అని స్పష్టం చేశారు.

### తొలి క్యాబినెట్ నుంచే హామీలను అమలు

యూడీఎఫ్ ఐదు గ్యారెంటీలు అమలు సాధ్యమా అంటున్న వారికి సమాధానం తెలంగాణ రాష్ట్రమేనని రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే తొలి క్యాబినెట్ సమావేశం నుంచే గ్యారంటీలను విజయవంతంగా అమలు చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో 25 లక్షల రైతు కుటుంబాలకు రూ.21 వేల కోట్ల మేర రుణాలను మాఫీ చేశామని తెలిపారు. సాగు చేసుకునే రైతులకు ఎకరాకు రూ.12 వేలు చొప్పున ఏడాదికి రూ.18 వేల కోట్లు రైతు భరోసా కింద అందజేస్తున్నామని చెప్పారు. తెలంగాణలో ఇప్పటికి 67,173 ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశామని, వివిధ శాఖల్లో నియామకాలు పూర్తి చేయడంతో పాటు ప్రజల సమక్షంలో ఎంపికైన వారికి నియామక పత్రాలు అందజేశామని వివరించారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించామని, 10 వేల బస్సులు, 50 వేల సిబ్బందితో ఉన్న ఆర్టీసీని నష్టాల నుంచి లాభాల్లోకి తీసుకువచ్చామని వివరించారు. ఉచిత బస్సు ప్రయాణంతో మహిళలకు నెలకు రూ.6 వేల నుంచి రూ.7 వేల వరకు ఆదా అవుతోందన్నారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసి, ఒక్కో ఇంటిని ర్మాణానికి రూ.5 లక్షల చొప్పున మంజూరు చేస్తు న్నామని వెల్లడించారు. 500కే గ్యాస్ సిలిండర్ పథకాన్ని అమలు చేస్తున్నామని చెప్పారు. తెలంగాణ రైజింగ్ విజన్ డాక్యుమెంట్-2047 ప్రకారం తెలంగాణను 2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా నిలపనున్నామని చెప్పారు. తెలంగాణ వృద్ధిరేటు 10.8 శాతంగా ఉందని అన్నారు.

### కేరళలోనూ మహిళలకు ఉచిత బస్సు

కేరళలోనూ మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కార్యక్రమాన్ని కాంగ్రెస్ తన గ్యారెంటీల్లో చేర్చింది. కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోని యూడీఎఫ్ కేరళ ఎన్నికల సందర్భంగా ఐదు గ్యారెంటీలు ప్రకటించగా అందులో మొదటి గ్యారెంటీగా కేఎస్ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణాన్ని చేర్చింది. రెండో గ్యారెంటీగా కాలేజీల్లో విద్యను అభ్యసిస్తున్న బాలికలకు నెలకు రూ.1,000 ఆర్థిక సహాయం, మూడో గ్యారెంటీగా సంక్షేమ పింఛన్లు నెలకు రూ.3 వేలకు పెంపు, నాలుగో గ్యారెంటీగా మాజీ సీఎం ఉమెన్ చాందీ పేరుతో ప్రతి కుటుంబానికి రూ.25 లక్షల ఆరోగ్య బీమా, ఐదో గ్యారెంటీగా యువతకు స్వయం ఉపాధి కోసం రూ.5 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు పేర్కొంది. వీటితో పాటుగా సముద్ర, విమానయాన రంగాలకు సంబంధించి ఐదు డ్రీమ్ ప్రాజెక్టులు, వయనాడ్‌లో గిరిజన వర్సిటీ ఏర్పాటు వాగ్దానాలు ఉన్నాయి.

# ఈ విజయానికి మీరే స్ఫూర్తి

(మొదటి పేజీ తరువాయి)

చెప్పారు. ముఖ్యంగా ట్రిపుల్ తలాక్ రద్దుపై ముస్లిం మహిళలు హర్షం వ్యక్తం చేశారని, అందుకే మైనారిటీలు ఎక్కువ ఉన్న డివిజన్లలో బీజేపీ విజయం సాధించిందని సంజయ్ వివరించారు. దీంతోపాటు 'మోదీ గిఫ్ట్' పేరుతో కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ప్రభుత్వ స్కూళ్లలో టెన్త్ విద్యార్థులందరికీ ఉచితంగా బ్రాండెడ్ సైకిళ్లను అందించిన అంశాన్ని ప్రస్తావించారు. 'ప్రజలకు నిరంతరం సేవ చేయడంలోనే తృప్తి ఉంటుంది. ప్రజా సమస్యల పరిష్కారానికి ఎప్పటికప్పుడు కృషి చేయండి. అట్టడుగు వర్గాల ప్రజలకు కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడంలో నిర్విరామంగా పనిచేయండ'ని మోదీ సంజయ్‌కు సూచించారు.

### నా పేరు చెప్పి దందాలు చేస్తే చర్యలు

భగత్‌నగర్: కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో తన పేరు చెప్పి ఎవరైనా కబ్జాలు, అక్రమ దందాలకు పాల్పడితే తీవ్ర పరిణామాలు ఉంటాయని కేంద్ర మంత్రి బండి సంజయ్ గురువారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. ఎవరైనా తన పేరు చెప్పుకుని అక్రమ దందాలు, పంచాయతీలు, సెటిల్‌మెంట్లతో ప్రజలను ఇబ్బంది పెడితే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. కొత్తగా ఎన్నికైన ప్రజా ప్రతినిధులు సైతం అలాంటి పైరవీకారులతో అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రజలకు నిరంతరం సేవ చేస్తూ పార్టీకి మంచి పేరు తెచ్చేలా పనిచేసేవారిని ప్రోత్సహిస్తానని, అదే సమయంలో ప్రజలను ఇబ్బంది పెడితే ఉపేక్షించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. తన పేరు చెబుతూ ఇబ్బంది పెడితే వెంటనే తన ఎంపీ కార్యాలయ సిబ్బంది దృష్టికి తీసుకురావాలని ప్రజలకు సూచించారు.

### మాయమాటలు కాంగ్రెస్ నైజం

బీజేపీ మాయమాటలు, బూటకపు హామీలు కాంగ్రెస్ నైజమని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండా రి శాంతికుమార్ దుయ్యబట్టారు. తెలంగాణ, రూ.6 లక్షల కోట్ల అప్పుల్లో ఉందన్న సంగతి తెలిసి కూడా కాంగ్రెస్, గత ఎన్నికల్లో అమలుకు సాధ్యంకాని హామీలిచ్చిందన్నారు. వనపర్తి జిల్లా ఖిలా ఘన్‌పూర్‌కి చెందిన పలువురు బీఆర్ఎస్ కార్యకర్తలు గురువారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో శాంతికుమార్ సమక్షంలో పార్టీలో చేరారు. 'బీజేపీలో నీటి బిందువుల్లా చేరికలు జరుగుతున్నాయి.. ఇవి మహాసంద్రంగా మారే రోజు ఎంతోదూరంలో లేద'ని ఆయన అన్నారు.

### కమ్యూనిస్టులతో కాంగ్రెస్ ద్వంద్వ వైఖరి: బీజేపీ

కమ్యూనిస్టు పార్టీలతో కాంగ్రెస్ ద్వంద్వ వైఖరి అనుసరిస్తోందని బీజేపీ ముఖ్య అధికార ప్రతినిధి ఎన్‌వీ సుభాష్ విమర్శించారు. కమ్యూనిస్టు పార్టీలతో ఒకవైపు జాతీయస్థాయిలో వ్యూహాత్మక ఒప్పందం చేసుకోవడం, మరోవైపు కేరళ వంటి రాష్ట్రాల్లో వ్యతిరేకంగా పనిచేస్తున్నట్లు నటించడం కాంగ్రెస్‌కు అలవాటేనన్నారు. ప్రధాని మోదీ, కేరళం సీఎం విజయన్ సోదరులంటూ సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు ఆయన హోదాకు తగవన్నారు. కమ్యూనిస్టు పార్టీల నాయకులు కాంగ్రెస్‌కు అమ్ముడుపోయారని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పోరెడ్డి కిషోర్ ఆరోపించారు.






# గ్రూప్-1 నియామకాలు సక్రమమే

(మొదటి పేజీ తరువాయి)

అవసరం లేదని భావిస్తున్నాం'' అని ధర్మాసనం తేల్చిచెప్పింది. గ్రూప్ -1 నియామక ప్రక్రియలో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ కొందరు అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించగా.. ఆ పిటిషన్లను విచారించిన సింగిల్ జడ్జి సంచలన తీర్పును వెలువరించిన సంగతి తెలిసిందే. ఆ తీర్పుతో అప్పటికే ఎంపికైన అభ్యర్థుల్లో ఆందోళన నెలకొంది. సింగిల్ జడ్జి ఆదేశాలను సవాల్ చేస్తూ టీజీపీఎస్సీ సహా ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులు హైకోర్టు డివిజన్ బెంచ్‌ను ఆశ్రయించారు. ఈ అప్పీళ్లపై సుదీర్ఘ విచారణ జరిపిన డివిజన్ బెంచ్ సింగిల్ బెంచ్ తీర్పును రద్దు చేసింది. అయితే, హైకోర్టు డివిజన్ బెంచ్ తీర్పును ఈ ఏడాది మార్చి 9న 2026న పి.ఆదిత్య, అవినాశ్ యాదవ్ సహా మరికొందరు సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. ఆ పిటిషన్ గురువారం జస్టిస్ విక్రమ్‌నాథ్ నేతృత్వంలోని జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన ద్విసభ్య ధర్మాసనం ఎదుట విచారణకు వచ్చింది.

### పారదర్శకంగా మూల్యాంకనం..

గ్రూప్-1 నియామక ప్రక్రియలో టీజీపీఎస్సీ అత్యంత పారదర్శక విధానాలను అనుసరించిందని కమిషన్ తరఫున సీనియర్ న్యాయవాది ఎస్.నిరంజన్ రెడ్డి సుప్రీంకోర్టుకు వివరించారు. నోటిఫికేషన్ నుంచి ఫలితాల వరకూ కమిషన్ ఎంతో పకడ్బందీగా, పటిష్ఠ ప్రణాళికలతో వ్యవహరించిందని తెలిపారు. మెయిన్స్ జవాబు పత్రాల మూల్యాంకనంలో అభ్యర్థులకు ఎలాంటి అన్యాయం జరగకుండా ఉండేందుకు అత్యంత శాస్త్రీయమైన 'ట్రిపుల్ వాల్యుయేషన్' (మూడంచెల మూల్యాంకనం) పద్ధతిని అమలు చేసినట్లు చెప్పారు. ''సాధారణంగా మూల్యాంకనం చేసేవారిలో కొందరు మార్కులు వేసేటప్పుడు కఠినంగా ఉంటారు. మరికొందరు ఉదారంగా వ్యవహరిస్తుంటారు. ఇటువంటి వ్యత్యాసాలను పూర్తిగా తొలగించి, అభ్యర్థులందరికీ సమాన న్యాయం చేకూర్చేందుకే ఈ వినూత్న విధానాన్ని పాటించాం'' అని నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. తెలుగులో తక్కువ మార్కులు వచ్చాయనే కారణంతో మూల్యాంకనమే సరిగా జరగలేదనడం సరికాదని నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ అభ్యర్థులతో పోలిస్తే ఆంధ్రప్రదేశ్ గ్రూప్-1 పరీక్షలు రాసిన అభ్యర్థులకు తెలుగులో మరింత తక్కువగా మార్కులు వచ్చాయని ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. తెలుగు పేపర్ల మూల్యాంకన బాధ్యతలు తెలుగు లెక్చరర్లకే అప్పగించాలనే వాదనను ఆయన తోసిపుచ్చారు. ఇంగ్లిష్, తెలుగు రెండు సబ్జెక్టులు బోధించగలిగేలెక్చరర్లు అనేకమంది ఉన్నారని తెలిపారు. మూడంచెల విధానంలో పేపర్ల వాల్యుయేషన్ చేపట్టినా, ఇలాంటి ఆరోపణలు చేయడం సరికాదని వాదించారు.

### మూడో విడతలో బార్ కోడ్ లేదు..

గ్రూప్ -1 పరీక్ష పత్రాల మూల్యాంకనం తీరు పలు సందేహాలకు తావిస్తోందని పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాది మణీందర్ సింగ్ సహా ఇతర న్యాయవాదులు వాదనలు వినిపించారు. మూడో విడత మూల్యాంకనంలో బార్ కోడింగ్ లేకపోవడం వల్లే అక్రమాలకు ఆస్కారం ఏర్పడిందన్నారు. సుమారు 924 మంది అభ్యర్థుల ఎంపికలో వ్యత్యాసాలు ఉన్నాయని ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. ఆన్సర్ కీలోనూ లోపాలు ఉన్నాయని తెలిపారు. కాగా, పిటిషనర్లు లేవనెత్తిన బార్ కోడ్ అంశంపై నిరంజన్ రెడ్డి ధర్మాసనానికి స్పష్టత ఇచ్చారు. మొదటి రెండు విడతల మూల్యాంకనంలో బార్ కోడ్ విధానాన్ని కచ్చితంగా పాటించినట్లు తెలిపారు. మూడో విడతలో మాత్రం అభ్యర్థి వివరాలు మూల్యాంకనం చేసేవారికి తెలియకుండా ఉండటంతోపాటు గోప్యతను కాపాడటం కోసమే బార్ కోడ్ వినియోగించలేదని, దీని వెనుక ఎలాంటి దురుద్దేశం లేదని స్పష్టం చేశారు. కాగా.. మూల్యాంకన విధానం, బార్ కోడింగ్ మినహాయింపు తదితర సాంకేతిక అంశాలపై ధర్మాసనం స్పష్టత కోరింది. టీజీపీఎస్సీ దాఖలు చేసిన అఫిడవిట్లు, ఆధారాలను క్షుణ్ణంగా పరిశీలించి.. ఈ పిటిషన్లను కొట్టివేస్తున్నట్లు ప్రకటించింది.

## ఆర్టెమిస్-2 ప్రయోగం విజయవంతం

కేప్ కెనవెరాల్: చందమామను చుట్టివచ్చేందుకు అమెరికా అంతరిక్ష పరిశోధనల సంస్థ నాసా తలపెట్టిన మానవసహిత మిషన్ ఆర్టెమిస్-2 ప్రయోగం విజయవంతంగా జరిగింది. నలుగురు వ్యోమగాములతో కూడిన ఓరియన్ వ్యోమనౌకను మోసుకుంటూ ఎస్ఎల్ఎస్ రాకెట్ ఫ్లోరిడాలోని కెన్నడీ స్పేస్ సెంటర్ నుంచి భారత కాలమానం ప్రకారం గురువారం తెల్లవారుజామున 3.54 గంటలకు నింగిలోకి దూసుకుపోయింది. రాకెట్ ప్రయాణాన్ని ప్రారంభించిన ఐదు నిమిషాలకు.. ''చందమామ ఉదయిస్తున్న దృశ్యం చాలా అందంగా కనిపిస్తోంది. మేం దాని దిశగానే వెళ్తున్నాం'' అని ఫ్లైట్ కమాండర్ రీడ్ వైజ్‌మన్ అన్నారు. దాదాపు ఐదున్నర దశాబ్దాల తర్వాత జాబిల్లి సమీపానికి మానవులను పంపడానికి నాసా చేపట్టిన యాత్ర కావడంతో.. స్థానికంగా వేలాది మంది ప్రజలు ఈ ప్రయోగాన్ని ఆసక్తిగా తిలకించారు. ఆ ప్రాంతంలోని రహదారులు, బీచ్‌లలో గుమిగూడి.. రాకెట్ నింగిలోకి దూసుకుపోగానే పెద్దపెట్టున అరుస్తూ, హర్షధ్వానాలు చేస్తూ తమ సంతోషాన్ని వెలిబుచ్చారు. అంతేకాదు.. యాభై ఏళ్ల క్రితం నాసా అపోలో మిషన్స్‌లో పాల్గొన్న వ్యోమగాముల్లో ఇప్పటికీ జీవించి ఉన్న కొందరు వ్యోమగాములు కూడా.. ఈ మిషన్ విజయవంతం కావాలని ఆకాంక్షించారు.

## ఇది ప్రజా ప్రభుత్వమా.. ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీయా?

(మొదటి పేజీ తరువాయి)

టెస్కో దకాల్సిన దుస్తులు, దుప్పట్ల రూ.200 కోట్ల ఆర్డర్ ఇంకా ఇవ్వకపోవడం వెనుక కారణం ఏమిటని నిలదీశారు. కమీషన్లు దండుకోవాలనే యావలో కాంగ్రెస్ దండుపాళ్యం ముఠా ప్రైవేట్ వ్యక్తులకు ఆర్డర్లు ఇస్తున్నదని ఆగ్రహం వ్యక్తంచేశారు. నేతన్నల ఉసురు పోసుకుంటున్న కరశ కాంగ్రెస్ సర్కార్‌కు తెలంగాణ ప్రజలు చరమగీతం పాడే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని హెచ్చరించారు.

### సామాజిక విప్లవకారుడు సర్వాయి పాపన్న: కేటీఆర్

బహుజనుల ఆత్మగౌరవం కోసం, పీడిత పక్షాల కోసం జీవితాంతం పోరాడిన మహాయోధుడు సర్దార్ సర్వాయి పాపన్న అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కొనియాడారు. బహుజన వీరుడు పాపన్నగౌడ్ వర్ధంతి సందర్భంగా గురువారం ఆయనకు ఎక్స్ వేదికగా నివాళులులర్పించారు.

## 16 నుంచి మళ్లీ పార్లమెంట్

న్యూఢిల్లీ: చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్‌ను కల్పించే నారీ వందనా అధినియమ్‌ను ప్రవేశపెట్టాలన్న కృతనిశ్చయంతో ఉన్న మోదీ ప్రభుత్వం ఈ నెల 16 నుంచి మూడు రోజులపాటు పార్లమెంట్ ఉభయ సభలను మళ్లీ సమావేశపరచాలని నిర్ణయించింది. గురువారం సాయంత్రం ఉభయ సభలు ప్రోరోగ్ కావడానికి బదులు వాయిదా పడ్డాయి. తాము బడ్జెట్ సమావేశాలనే ప్రస్తుతం వాయిదా వేసి మళ్లీ రెండు మూడు వారాల్లో ప్రారంభించాలనుకుంటున్నామని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెణ్ రిజిజు గురువారం తెలిపారు. బడ్జెట్ సమావేశాలను మళ్లీ సమావేశపరుస్తారా అని కాంగ్రెస్ నేత జైరాంరమేశ్ రాజ్యసభలో అడగడంతో ఆయన ఈ విషయం వెల్లడించారు. కేవలం రాజకీయ కారణాల వల్లే మహిళా బిల్లును ఆగమేఘాలపై ప్రవేశపెడుతున్నారని, ఎన్నికల కోడ్‌కు ఇది విరుద్ధమని జైరాంరమేశ్ వ్యాఖ్యలను ఆయన తోసిపుచ్చారు. 30 నెలలుగా ఈ విషయంలో ఎందుకు నిర్ణయం తీసుకోలేదని, జనగణన తర్వాత మహిళా రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెడతామన్నవారు ఇప్పుడెందుకు ఆ బిల్లును తేవాలనుకుంటున్నారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నిలదీశారు. కాగా ఎన్నికలైన తర్వాత తాము అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని కోరుతూ లేఖ రాసిన విషయం ఖర్గే ప్రస్తావించగా అలా సాధ్యం కాదని కిరెణ్ రిజిజు చెప్పారు. ప్రజలకిచ్చిన వాగ్దానం నెరవేర్చడమే తమ కర్తవ్యమని, దానికీ ఎన్నికలకూ సంబంధం లేదన్నారు. ఈ బిల్లును ఇక ఆలస్యం చేయవద్దని తాము ప్రార్థిస్తున్నామని చెప్పారు. కాగా ప్రభుత్వం ప్రజలకు జవాబుదారీ అని ఎప్పుడు బిల్లు ప్రవేశపెట్టాలో నిర్ణయించే అధికారం ప్రభుత్వానికి ఉన్నదని బీజేపీ ఎంపీ జగత్ ప్రకాశ్ నడ్డా అన్నారు. ఇది అప్రజాస్వామికమని ఖర్గే వ్యాఖ్యానించారు. కాగా మహిళా రిజర్వేషన్‌లో భాగంగా దళితులు, బీసీలకు రిజర్వేషన్ మాటేమిటని ఆర్‌జేడీ ఎంపీ మనోజ్ ఝా ప్రశ్నించారు. లోక్‌సభ సీట్లను 543 నుంచి 816కు పెంచేందుకు ఉద్దేశించిన బిల్లుకు ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టనుంది.

## నేటి నుంచి మహేశ్ గౌడ్ జిల్లాల పర్యటన

(మొదటి పేజీ తరువాయి)

నేపథ్యంలో తన జిల్లా పర్యటనకు విరామం ఇచ్చారు. శుక్రవారం నుంచి తన పర్యటనను తిరిగి ప్రారంభిస్తున్నారు. ఈ రెండు రోజుల్లో నాలుగు జిల్లాలు పర్యటించి.. ఆయా డీసీసీల కార్యవర్గాలతో సమావేశమవుతారు. పార్టీ సంస్థాగత నిర్మాణం, ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడంపై ఈ సమావేశాల్లో దిశానిర్దేశం చేయనున్నారు. కాగా, గాంధీభవన్‌లో సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి కార్యక్రమం టీపీసీసీ కల్లు గీత కార్మిక విభాగం ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. కాంగ్రెస్ నేతలు, కల్లు గీత కార్మిక విభాగం కార్యవర్గ సభ్యులు.. పాపన్న చిత్రపటానికి నివాళులర్పించారు. సామాజిక న్యాయం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన వీరుడు పాపన్న అంటూ మహేశ్ గౌడ్ ఓ ప్రకటనలో కొనియాడారు.

## 'భూభారతి'తో భూ సమస్యలు పరిష్కారం

(మొదటి పేజీ తరువాయి)

ప్రయోగాత్మకంగా ఎంపిక చేసిన ప్రాంతాల్లో 45 రోజుల తర్వాత వచ్చే ఫలితాలను బట్టి మార్పులు, చేర్పులు చేసి రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో ఒక మండలంలో, ఆ తర్వాత రాష్ట్రవ్యాప్తంగా భూ భారతి పోర్టల్ అమలు చేస్తామని తెలిపారు. ప్రతి జిల్లాలో 70 రెవెన్యూ గ్రామాలను ఎంపిక చేసి భూములను సమగ్రంగా సర్వే చేస్తామన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ధరణి పేరుతో రైతులకు అనేక సమస్యలు సృష్టించిందని, ఏళ్ల పాటు రైతులు ఇబ్బందులు పడ్డారని ఆరోపించారు. అందుకే తాము ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ధరణి పోర్టల్‌ను తీసేశామని, దానిని బంగాళాఖాతంలో వేశామన్నారు. రాష్ట్రంలో దశాబ్దాలుగా మోక్షం లేకుండా ఉన్న సాదాబైనామాల సమస్యను శాశ్వతంగా పరిష్కరించడానికి ప్రభుత్వం చర్యలు చేట్టిందని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న సాదాబైనామా దరఖాస్తులకు పరిష్కారం లభిస్తుందని చెప్పారు. భూమి సాగుచేస్తూ వారి ఆధీనంలో ఉండే భూములకు సంబంధించి సదరు వ్యక్తి నుంచి సమ్మతి పత్రం తీసుకుని వారికే భూమి పట్టాను ఖరారు చేస్తామని, ఇందుకోసం ఇటీవలే భూభారతిలో సవరణ చేసి జీవో జారీ చేశామన్నారు.

### నెలాఖరులోగా రెండో విడత ఇందిరమ్మ ఇళ్లు

ఇళ్లులేని పేదలందరికీ ఇందిరమ్మ పథకం కింద ఇళ్లు కేటాయిస్తామని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు. ఈనెలాఖరులోగా రెండో విడత ఇందిరమ్మ ఇళ్లను కేటాయిస్తామని వెల్లడించారు. శాసన సభలో బీఆర్ఎస్ నాయకులు టెర్రరిస్టుల మాదిరిగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు.

# మణికొండలో భక్తిశ్రద్ధలతో హనుమాన్ జన్మదిన వేడుకలు





## వైభవంగా సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు వంద జంటలతో ఆధ్యాత్మిక శోభ..

మైలర్ దేవ్ పల్లి, ఏప్రిల్ 02 ( వార్త వేదిక సూర్య ) : మణికొండ క్వార్టర్స్ పైప్‌లైన్ రోడ్డులోని శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయంలో గురువారం పౌర్ణమిని పురస్కరించుకుని హనుమాన్ జన్మదిన వేడుకలు కన్నుల పండుగగా జరిగాయి. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ, వి ఆర్ 4 సహాయోగ్ చారిటబుల్ ట్రస్టు సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఆధ్యాత్మిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

వి ఆర్ 4 సహాయోగ్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో మండువ మధుసూదన్ శర్మ పౌరోహిత్యంలో శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వ్రతాలను వినూత్న రీతిలో నిర్వహించారు. భక్తులపై ఆర్థిక భారం పడకుండా, ఎలాంటి రుసుము తీసుకోకుండా ట్రస్టు ద్వారానే సంపూర్ణ పూజా సామాగ్రిని సమకూర్చడం విశేషం. ఈ సామూహిక వ్రతంలో సుమారు 100 మంది (శతజోడి) పుణ్య దంపతులు పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. వ్రతానంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో భారీ సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా కార్యక్రమ విజయవంతానికి కృషి చేసిన ఆలయ కమిటీ సభ్యులను, అర్చకులను ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ అందె లక్ష్మణ్ రావు దుశ్శాలువాలతో సత్కరించారు. ఈ శుభకార్యంలో ట్రస్టు సభ్యులు దిలీప్ కక్కడ్, ధర్మపురి సుమనలిని, హరి హరనాథ్ రెడ్డి, మోహన్ కుమార్ పాణిగ్రహి, ఆలయ పూజారి విశ్వనాథ్ శర్మ, కమిటీ సభ్యులు జొన్నాడ లక్ష్మయ్య, ధనేశ్వర్, కేశవచారి, పాండు, జ్ఞానేశ్వర్, సదానందం, మల్లేష్, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.



## శాస్త్రిపురం అయోధ్యనాథ్ మందిరంలో హనుమాన్ జయంతి వేడుకలు

### భక్తిశ్రద్ధలతో హనుమాన్ చాలీసా పారాయణం..

### ఆధ్యాత్మిక శోభితం శాస్త్రిపురం

మైలర్ దేవ్ పల్లి, ఏప్రిల్ 02 ( వార్త వేదిక సూర్య ) : భాగ్యనగర్ పరిధిలోని శాస్త్రిపురం అయోధ్యనాథ్ మందిరంలో గురువారం హనుమాన్ జయంతి వేడుకలను భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో, ఘనంగా నిర్వహించారు. ఆంజనేయస్వామి వారి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ఆలయంలో తెల్లవారుజాము నుంచే ప్రత్యేక పూజా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సామూహికంగా హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. భక్తుల రామనామ స్మరణతో మందిరం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. హనుమంతుడికి సింధూర అలంకరణ, ఆకు పూజలు మరియు విశేష అభిషేకాలను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు మాట్లాడుతూ.. సమాజ హితం కోసం, లోక కల్యాణం కోసమే ఏటా హనుమాన్ జయంతి ఉత్సవాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. హనుమంతుడిని స్మరించుకోవడం వల్ల ఆపదలు తొలగి, ధైర్యసాహసాలు లభిస్తాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ స్వామి వారి ఆశీస్సులతో సుఖశాంతులతో వర్ధిల్లాలని వారు కోరుకున్నారు.



ఈ కార్యక్రమంలో స్థానిక కాలనీల ప్రజలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. పూజల అనంతరం భక్తులకు భారీగా ప్రసాద వితరణ చేపట్టారు.

## హనుమాన్ దేవుని ఆశీస్సులు రాష్ట్ర ప్రజలందరికి ఉండాలి

### మాజీ కార్పొరేటర్ - కంది శైలజ శ్రీకాంత్

సికింద్రాబాద్, ఏప్రిల్ 02(వార్త వేదిక సూర్య) హనుమాన్ జయంతి ఉత్సవాలు పురస్కరించుకొని బౌద్ధనగర్ డివిజన్ అశోక్ నగర్ హనుమాన్ ఆలయం, అంబర్ నగర్ కట్ట బస్తి దవాఖాన,





గంగపుత్ర సొసైటీ లేన్ వారసిగూడ పలు ప్రాంతాల్లో గురువారం ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ కార్పొరేటర్ కంది శైలజ శ్రీకాంత్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కలు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... రాష్ట్ర ప్రజలందరికి ఆ యొక్క హనుమాన్ ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కంది నారాయణ, రాజేష్, కొండ కిషోర్, మురళి, భాగ్యలక్ష్మి, గణేష్, ఓం ప్రకాష్, రఘు, రమేష్, సంతోష్, జగన్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు

## పురాతన ఆలయాల పరిరక్షణ మన బాధ్యత: పర్వతాల రాజేందర్



మైలర్ దేవ్ పల్లి, ఏప్రిల్ 02 ( వార్త వేదిక సూర్య ) : మన సంస్కృతికి వారసత్వ సంపదైన ప్రాచీన దేవాలయాలను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి ధర్మమని జి పిఈ సి సంస్థాగత కార్యదర్శి పర్వతాల రాజేందర్ పిలుపునిచ్చారు. హనుమాన్ జయంతి పురస్కరిం చుకుని చారిత్రక జహనుమా శ్రీ హనుమాన్ మందిరం లో నిర్వహించిన వేడుకల్లో ఆయన హాజరై య్యారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తరతరాల భక్తికి నిలువుటద్దంగా నిలిచిన ఇలాంటి పురాతన ఆలయాలే మన అస్తిత్వమని, వీటిని పరిరక్షించి భావి తరాలకు అందించడం మనందరి బాధ్యతని గుర్తు చేశారు. భక్తి భావంతో పాటు సామాజిక బాధ్యతను పెంపొందించుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో భాగంగా స్వామివారికి నిర్వహించిన ప్రత్యేక పూజలు, హనుమాన్ చాలీసా పారాయణంలో భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం జరిగిన అన్నదాన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు.

## హనుమాన్ జయంతి వేడుకల్లో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ - కొంతం దీపిక నరేష్



సికింద్రాబాద్, ఏప్రిల్ 02(వార్త వేదిక సూర్య) హనుమాన్ జయంతి వేడుకలు పురస్కరించుకొని గురువారం మోండా మార్కెట్ డివిజన్ రెజిమెంటల్ బజార్ వైదిక సంఘం, మారుతి వీధి, మోండా మార్కెట్ కమాన్, సెకండ్ బజార్, కుమ్మరిగూడ పలు ప్రాంతాల్లో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ కార్పొరేటర్ కొంతం దీపిక నరేష్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కలు చెల్లించుకున్నారు.

అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని యువకులు ఏర్పాటు చేసిన బ్లడ్ డొనేషన్ క్యాంప్ లో పాల్గొన్నారు. అదేవిధంగా మోండా డివిజన్లో పంచముఖి హనుమాన్ ఆలయం ను దర్శించుకొని మోండా మార్కెట్ మీదగా గౌలిగూడ రామాలయం వద్దకు చేరుకొని విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తాడ్బండ్ హనుమాన్ దేవాలయం వరకు బయలుదేరిన హనుమాన్ శోభాయాత్ర లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...

రాష్ట్ర ప్రజలందరికి ఆ యొక్క హనుమాన్ ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు ఉన్నారు

## శ్రీ గాయత్రి మాత దేవాలయంలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



మైలర్ దేవ్ పల్లి, ఏప్రిల్ 02 ( వార్త వేదిక సూర్య ) : మైలర్ దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని చెల్క బావి వినయ నగర్‌లో ఉన్న శ్రీ గాయత్రి మాతా దేవాలయంలో హనుమాన్ జయంతి వేడుకలను గురువారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాన్ని ప్రత్యేకంగా అలంకరించి, హనుమాన్ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం మొత్తం భక్తి భావంతో కళకళలాడింది. పూజా కార్యక్రమాల అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించగా, పరిసర ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై భక్తిశ్రద్ధలతో పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. భక్తుల రాకపోకలతో ఆలయ పరిసరాలు సందడిగా మారాయి. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షులు సంఘం నరేష్, ప్రధాన కార్యదర్శి ఉమ్మల్ రామాంజనేయులు మాట్లాడుతూ హనుమాన్ జయంతి పర్వదినం భక్తులకు ధైర్యం, భక్తి, శక్తిని అందించే మహత్తరమైన రోజు అని పేర్కొన్నారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యత, సేవా భావం పెంపొందించేందుకు ఎంతో దోహదపడతాయని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమం సంహరించిన దాతలకు, పెద్దలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రముఖులు, కమిటీ సభ్యులు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## శాస్త్రిపురంలో పాత కక్షలతో యువకుడిపై గొడ్డలితో దాడి

### ముగ్గురు నిందితుల అరెస్ట్

మైలర్ దేవ్ పల్లి, ఏప్రిల్ 02 ( వార్త వేదిక సూర్య ) :





పాత కక్షలను మనసులో పెట్టుకొని ఒక యువకుడిపై గొడ్డలి, కత్తులతో హత్యాయత్నానికి పాల్పడిన ముగ్గురు నిందితులను మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు గురువారం అరెస్ట్ చేశారు. రాజేంద్రనగర్ డీసీపీ కార్యాలయం తెలిపిన వివరాల ప్రకారం.. శాస్త్రిపురానికి చెందిన మొహమ్మద్ ఫహద్ అలియాస్ ఫహద్ బాబా (19) అనే యువకుడిపై బుధవారం అర్ధరాత్రి దాడి జరిగింది. శాస్త్రిపురంలోని అదిబా హోటల్ సమీపంలో ఫహద్ నడుచుకుంటూ వెళ్తుండగా, ఒక్కసారిగా నిందితులు సయ్యద్ షాబాజ్, షానవాజ్ ఖాన్, రిజ్వాన్ బిన్ సులేమాన్‌లు అడ్డుకున్నారు. వెంట తెచ్చుకున్న గొడ్డలి, కత్తితో ఫహద్ తల వెనుక భాగంలో, చెవిపై తీవ్రంగా గాయపరిచారు. తీవ్ర రక్తస్రావమైన బాధితుడిని గమనించిన స్థానికులు వెంటనే ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం అతని పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. గత ఏడాది (2025లో) ఫహద్‌పై ఒక కేసు నమోదైంది. ఆ సమయంలో నిందితుడైన సయ్యద్ షాబాజ్‌పై ఫహద్ దాడి చేసినట్లు పోలీసులు గుర్తించారు. ఆ కక్షతోనే షాబాజ్ తన స్నేహితులతో కలిసి ఈ ఘాతుకానికి ఒడిగట్టాడు. పోలీసులు నిందితుల నుంచి దాడికి వాడిన గొడ్డలి, కత్తి మరియు కొడవలిని స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి నిందితులను కోర్టుకు తరలించినట్లు పోలీసులు వెల్లడించారు.

## కన్నులపండువగా హనుమాన్ శోభాయాత్ర

### భారీగా తరలివచ్చిన భక్తులు.. పాల్గొన్న తోకల శ్రీనివాస్ రెడ్డి

మైలర్ దేవ్ పల్లి, ఏప్రిల్ 02 ( వార్త వేదిక సూర్య ) : హనుమాన్ జయంతి వేడుకలను పురస్కరించుకుని మైలార్‌దేవ్‌పల్లిలో నిర్వహించిన హనుమాన్ విజయోత్సవ శోభాయాత్ర అత్యంత వైభవంగా జరిగింది. మైలార్‌దేవ్‌పల్లి విలేజ్ హనుమాన్ దేవాలయం నుండి ప్రారంభమైన ఈ యాత్రలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై య్యారు. ఈ సందర్భంగా కేసరి నందనుడిని స్మరిస్తూ భక్తులు చేసిన 'జై శ్రీరామ్', 'జై హనుమాన్' నినాదాలతో పరిసర ప్రాంతాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో భక్తులతో కలిసి శ్రీనివాస్ రెడ్డి యాత్రలో సాగారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్రజలందరికీ హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆంజనేయ స్వామి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, ధైర్యసాహసాలతో ముందడుగు వేయాలని ఆయన ఆకాంక్షించారు. పండుగ వాతావరణంలో జరిగిన ఈ కార్యక్రమంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు భారీ ఏర్పాట్లు చేశారు.

## పద్మశాలి పురంలో ఆధ్యాత్మిక శోభ.. 41 రోజుల పాటు హనుమాన్ చాలీసా పారాయణం

మైలర్ దేవ్ పల్లి, ఏప్రిల్ 02 ( వార్త వేదిక సూర్య ) : మైలర్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలో పద్మ శాలి పురం లోని శ్రీ శివమార్కండేయ సీతారామాంజనేయ దేవాలయంలో హనుమాన్ జన్మ మహోత్సవ వేడుకలను పురస్కరించుకొని 41 రోజుల పాటు నిర్వహించే ప్రత్యేక హనుమాన్ చాలీసా పారాయణ మహోత్సవం గురువారం వైభవంగా ప్రారంభమైంది. శుక్ల పౌర్ణిమను పురస్కరించుకొని ఆలయ ప్రాంగణంలో



సుమారు 50 మంది చిన్నారులతో కలిసి సామూహికంగా 11 సార్లు హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. నేటి నుండి ప్రారంభమైన ఈ కార్యక్రమం మే 12వ తేదీ (దశమి - ఆంజనేయ జన్మ మహోత్సవం) వరకు నిరంతరాయంగా 41 రోజుల పాటు కొనసాగుతుందని ఆలయ నిర్వాహకులు తెలిపారు. ప్రతిరోజూ సాయంత్రం 6:00 గంటలకు భక్తులు, ముఖ్యంగా చిన్న పిల్లలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ పారాయణాన్ని కొనసాగిస్తారని పేర్కొన్నారు. రాబోయే తరాలకు మన సంస్కృతిని, భక్తిని పరిచయం చేయడంతో పాటు, లోక కల్యాణం కోసం ఈ దీక్షను చేపట్టినట్లు వారు వివరించారు. ఈ పవిత్ర కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు.



# భక్తితో ముక్తి.. శక్తితో రక్షణ

### మైలార్‌దేవ్‌పల్లిలో 'రామసేన' వినూత్న ఆధ్యాత్మిక, క్రీడా యజ్ఞం!

### హనుమాన్ చాలీసా పారాయణం.. కుంగ్‌ఫు శిక్షణ.. రక్తదానం: మాస్టర్ రామాంజనేయులు త్రివేణి సంగమం

### యువతను సంస్కారవంతులుగా, శక్తివంతులుగా తీర్చిదిద్దుతున్న శ్రీ గాయత్రి మాత దేవాలయం



మైలర్ దేవ్ పల్లి, ఏప్రిల్ 02 ( వార్త వేదిక సూర్య ) :
నేటి ఆధునిక కాలంలో యువత పాశ్చాత్య సంస్కృతి వైపు పరుగులు తీస్తూ భారతీయ మూలాలను, శారీరక ఆరోగ్యాన్ని విస్మరిస్తోంది. ఈ తరుణంలో మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని చెల్మబావి వినాయక నగర్ ఒక కొత్త మార్పుకు వేదికైంది. ఆధ్యాత్మికత, ఆత్మరక్షణ మరియు సామాజిక సేవలను ఒకే గొడుగు కిందకు తెస్తూ రామసేన కుంగ్‌ఫు మరియు కిక్ బాక్సింగ్ అకాడమీ వినూత్న రీతిలో యువతను ఉత్తేజపరుస్తోంది. శ్రీ గాయత్రి మాత దేవాలయ కమిటీ ప్రధాన కార్యదర్శి ఉమూల్ రామాంజనేయులు ఆధ్వర్యంలో శిక్షణ కేవలం శారీరక వ్యాయామంతోనే ముగియదు. శిక్షణకు ముందు విద్యార్థులతో హనుమాన్ చాలీసా పారాయణం చేయిస్తూ, వారిలో ఏకాగ్రతను, భక్తి భావాన్ని మరియు మానసిక స్థైర్యాన్ని నింపు తున్నారు. హనుమంతుని శక్తిని ఆదర్శంగా తీసుకుని, క్రమశిక్షణతో కూడిన జీవనాన్ని గడపాలని ఆయన యువతకు బోధిస్తున్నారు. ప్రతిరోజూ ఉదయం 6 గంటల నుండి 8 గంటల వరకు ఉచితంగా కుంగ్‌ఫు మరియు కిక్ బాక్సింగ్ మెళకువలను అందిస్తున్నారు. ఆత్మరక్షణ నేర్చుకోవడం ద్వారా యువతలో భయం పోయి ఆత్మవిశ్వాసం పెరుగుతుందని, ముఖ్యంగా మహిళలకు ఇది శ్రీరామరక్ష అని ఆయన నమ్ముతారు. ఎటువంటి ఫీజులు ఆశించకుండా సేవా దృక్పథంతో రామాంజనేయులు అందిస్తున్న ఈ శిక్షణ పట్ల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఒకవైపు ఆధ్యాత్మికత, మరోవైపు క్రీడలతో పాటు రామాంజనేయులు మానవత్వాన్ని చాటుకుం టున్నారు. అత్యవసర స్థితిలో ఉన్న పేషెంట్లకు స్వచ్ఛందంగా రక్తదానం చేస్తూ ప్రాణదాతగా నిలుస్తున్నారు. శరీరం క్రీడలతో దృఢంగా ఉండాలి.. మనస్సు భక్తితో ప్రశాంతంగా ఉండాలి.. చేతులు సేవలో నిమగ్నం కావాలి అనే సిద్ధాంతాన్ని ఆయన స్వయంగా ఆచరించి చూపిస్తున్నారు. ఉమూల్ రామాంజనేయులు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...యువత కేవలం పుస్తకాలకే పరిమితం కాకుండా, ఆధ్యాత్మిక చింతనతో పాటు శారీరక శక్తిని పెంపొందించుకోవాలి. హనుమాన్ చాలీసా పారాయణం వల్ల కలిగే మానసిక బలం, మార్షల్ ఆర్ట్స్ వల్ల వచ్చే శారీరక బలం మిమ్మల్ని విజేతలుగా నిలుపుతాయి. మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ యువత ఈ ఆధ్యాత్మిక, క్రీడా శిక్షణను సద్వినియోగం చేసుకో వాలని కోరారు.భక్తిని, శక్తిని సమానంగా బోధిస్తున్న ఈ వినూత్న ప్రయత్నం మైలార్‌దేవ్‌పల్లి యువతకు ఒక గొప్ప మార్గదర్శకంగా నిలుస్తోంది.



## సిసి రోడ్లు, డ్రైయినేజీ పనులు చేపడతాం

### ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

### చిట్యాల మున్సిపాలిటీలో ప్రగతి ప్రణాళిక కార్యక్రమం

నల్లగొండ బ్యూరో, ఏప్రిల్ 2 (వార్తా వేదిక సూర్య )
చిట్యాల మున్సిపాలిటీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ..చిట్యాల మున్సిపాలిటీలో ఇందిరమ్మ ఇండ్లు కేటాయిస్తాంమని, 30 పడకల ఆసుపత్రి నిర్మాణం చేపడతామని తెలిపారు. బతుకమ్మ కుంటను నిర్మాణం చేసుకుందామని, ప్రతి వార్డులో సిసి రోడ్లు, డ్రెయినేజీ పనులు చేపడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సి.ఈ.ఓ ప్రేమ్ కరణ్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పున్న కైలాష్ నేత, స్థానిక మున్సిపాలిటీ చైర్మన్ పందిరి గీత రమేష్, మార్కెట్ చైర్మన్ నర్రా వినోద మోహన్ రెడ్డి, స్థానిక కౌన్సిలర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా కళలని పరిరక్షించాలి

గట్టుప్పల ఏప్రిల్2.వార్త వేదిక సూర్య:



మండలం లో ప్రజానాట్యమండలి మూడవ మహాసభ రావుల నరసింహ అధ్యక్షతన జరగిన మహాసభ కి ముఖ్యఅతిథిగా హాజరైన ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి పాల్గొని వారు మాట్లాడుతూ ప్రజా కలల పరిరక్షణ కోసం కళాకారులు ఉ ద్యమించాలని జానపద వృత్తి కళాకారుల పరిరక్షణ కోసం పాటై ఆటై ముందుడలి అన్నారు.ప్రజారాచమల్లి నల్లగొండ జిల్లా ఎనిమిదవ మహాసభలు ఈనెల ఏప్రిల్ 6 7 తేదీల్లో నల్గొండ టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో ఉంటుందని ప్రజా కళాకారులు పాల్గొని జయప్రదం చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు ప్రజా శ్రమ సముద్రం నుండి పుట్టిన జానపద గ్రామీణ కలలు ప్రపంచీకరణ పడక నీడలో వస్తున్న వింత పూకడల్లో నిర్వీర్యం అవుతున్నాయని అన్నారు. గట్టుప్పల మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రావుల నరసింహ ప్రధాన కార్యదర్శిగా వల్లూరి శ్రీశైలం సహకార దర్శిగా వావిళ్ళ నరసింహ ఉపాధ్యక్షులుగా గిరి వెంకటేశం కోశాధికారిగా వల్లూరి నరేష్ మరో 9 మందితో నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమానికి గ్రామ ఉపసర్పంచ్ బొట్ట శివకుమార్ ప్రజానాట్యమండలి మునుగోడు డివిజన్ ప్రధాన కార్యదర్శి చిలుకూరి బిక్షం, మునుగోడు డివిజన్ కమిటీ సభ్యుడు పగిళ్ల యాదయ్య, కర్నాటి వెంకటేశం తదితరులు పాల్గొన్నారు

## మేము మంత్రిగారి తాలుకా

### నల్లగొండ లో ట్రెండ్ అవుతున్న ఫైర్ బ్రాండ్ ఫోటో ప్లేట్

నల్గొండ టౌన్ ఏప్రిల్ 2 /వార్త వేదిక సూర్య/



నెంబర్ ప్లేట్ బలే ఉంది కదా.ఎంతైనా అక్కడ ఉంది ఫైర్ బ్రాండ్ ఫోటో మరి. ర్యాష్ డ్రైవింగ్ తో రోడ్లపై రయ్ రయ్ మని తిరగొచ్చు.హెల్మెట్ లేకుండా ప్రయాణమూ చేయొచ్చు.అంతేనా....ఇంకా ఉంది.జేబులో లైసెన్స్ అవసరం లేదు.వెహికిల్ పేపర్ల తో పనిలేదు.తాగి డ్రైవింగ్ చేసినా ఏమీ కాదు. ఒక్క మాటలో చెప్పాలంటే నిబంధనలు వాళ్ళకు అవసరం లేనేలేదు.ఎందుకంటే బండి వెనకాల ఫోటో ఉంది,సారు పేరూ ఉంది.అందుకే అన్నిటికీ ఒక్కటే సమాధానం.మేమూ మంత్రి గారి తాలూకా.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

దేవరకొండ ఏప్రిల్ 2( వార్త వేదిక సూర్య):-



దేవరకొండ పట్టణంలోని వాసవి కళ్యాణ మండపంలో, కొండమల్లెపల్లి పట్టణంలో జరిగిన వివాహ వేడుకల్లో బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట చందంపేట మాజీ ఎంపీపీ ముత్యాల సర్వయ్య, కేసాని లింగా రెడ్డి, కేతవత్ శంకర్, బొడ్డుపల్లి కృష్ణ, వడత్య బాలు, జమీర్ బాబా తదితరులు పాల్గొన్నారు



## ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

### మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

నల్లగొండ బ్యూరో, ఏప్రిల్ 2 (వార్తా వేదిక సూర్య )
నల్లగొండ జిల్లా తిప్పర్తి మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద నిర్వహించిన "ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక" గ్రామసభలో రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గ్రామ సర్పంచ్ రజిత అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, ఇతర ప్రజా ప్రతినిధుల అధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా గ్రామస్థుల సమస్యలను నేరుగా తెలుసుకొని, సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా చర్యలు తీసుకోవడం, అలాగే గ్రామ అభివృద్ధి ప్రణాళికల పై చర్చ జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, తిప్పర్తి మండల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. క్షేత్రస్థాయిలో ప్రజల వినతులను స్వీకరించి, సత్వర పరిష్కారం చేయాలని అధికారులను ఆదేశించారు.

## నేడు నల్లగొండ విద్యుత్ సంస్థ సర్కిల్ కార్యాలయం ముందు వంటావార్పు

నల్గొండ టౌన్ ఏప్రిల్ 2 /వార్తా వేదిక సూర్య/





ధర్నా కార్యక్రమం నిర్వహిస్తుండగా.... వారికి సంఘీభావంగా ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు... ఈ సందర్భంగా కంచర్ల మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవట్లేదని...విద్యుత్ సంస్థ కు చెందిన ఆర్టిజన్ కార్మికులందరినీ రెగ్యులర్ చేస్తామన్న వారి హామీ ఇప్పటికి నెరవేర్చలేదని.. మీ న్యాయమైన కోర్కెలు.. తీర్చే వరకు మీకు భాసటగా ఉంటామని... ఐకమత్యంతో మీరంతా మీ కోర్కెల సాధనకు ప్రభుత్వంపై పోరాటం చేయాలని.. బిఆర్ఎస్ పార్టీగా నల్లగొండ మాజీ శాసనసభ్యుని గా తన సహాయ సహకారాలు.. మా మద్దతు మీకు ఉంటుందని... త్వరగా మీ సమస్యలు పరిష్కారం కావాలని కోరుకుంటున్నామని తెలియజేశారు... ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షులు రేగట్టె మల్లికార్జున రెడ్డి, నల్లగొండ మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, మాజీ కౌన్సిలర్ రావుల శ్రీనివాస్ రెడ్డి, తోపాటు వివిధ,విద్యుత్ సంఘాల నాయకులు, పాల్గొన్నారు

## నార్కట్‌పల్లి లో ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికా గ్రామసభ లో పాల్గొన్న జిల్లా ఎస్పీ





నల్లగొండ బ్యూరో, ఏప్రిల్ 2 (వార్తా వేదిక సూర్య )
నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి గ్రామపంచాయతీ ఆవరణంలో గురువారం ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికా గ్రామసభను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ హాజరై గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. గ్రామ అభివృద్ధి, ప్రజా భద్రత, నేర నియంత్రణ, రోడ్డు భద్రత వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, గ్రామాల్లో నేరాలను అరికట్టడానికి సీసీ కెమెరాల ఏర్పాటు చాలా ముఖ్యమని తెలిపారు. ముఖ్యంగా గ్రామ ప్రవేశ ద్వారాలు, ప్రధాన రహదారులు, కాలనీలు, మార్కెట్ ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తే అనుమానాస్పద వ్యక్తులను గుర్తించడం సులభమవుతుందని చెప్పారు. ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ ఇళ్ల వద్ద, వ్యాపార సంస్థల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

అలాగే రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన తెలిపారు. వాహనం నడిపే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ఇది ప్రాణాలను కాపాడే ముఖ్యమైన భద్రతా చర్య అని చెప్పారు. ద్విచక్ర వాహనదారులు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని, అధిక వేగం, నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయడం వంటి చర్యలు ప్రమాదాలకు దారితీస్తాయని హెచ్చరించారు. గ్రామాల్లో శాంతి భద్రతలు కాపాడటంలో ప్రజల సహకారం ఎంతో అవసరమని, ఏదైనా అనుమానాస్పద కార్యకలాపాలు గమనించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని కోరారు.యువత మద్యపానం, మాదకద్రవ్యాల వినియోగం వంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, తమ భవిష్యత్తును సురక్షితంగా నిర్మించుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ఎస్బి సీఐ రాము,నార్కట్పల్లి సీఐ నాగరాజు, ఎస్సై విష్ణు, మండల స్థాయి అధికారులు, గ్రామ సర్పంచ్, గ్రామ పెద్దలు, మహిళా సంఘాల సభ్యులు, యువత మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి

### జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి

నల్లగొండ బ్యూరో, ఏప్రిల్ 2 (వార్తా వేదిక సూర్య )



వంటింటి గ్యాస్ ధరలను యుద్ధం పేరుతో పెంచడం అన్యాయమని, వెంటనే తగ్గించాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి డిమాండ్ చేశారు. గురువారం నల్లగొండ మండలం అనంతారం గ్రామంలో నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆమె మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ధరలు అమాంతం పెరిగిపోయాయని, దీంతో సామాన్య ప్రజలు తినలేని, కొనలేని పరిస్థితుల్లోకి నెట్టబడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. సంక్షేమ పథకాలను గాలికొదిలేసి, ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేశారని ఆమె విమర్శించారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందని పేర్కొన్నారు. మహిళలకు నెలకు రూ.2500, విద్యార్థులకు స్కూటీలు, ఉచిత విద్య మరియు వైద్యం అందించాలని ఆమె డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు, మురికి కాలువలు వంటి మౌలిక వసతులు అభివృద్ధి చెందకపోవడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అధికారంలోకి వచ్చినప్పటి నుండి పెండింగ్ బిల్లులు కూడా చెల్లించకపోవడం ఏమిటని ప్రశ్నించారు. మహిళలంతా ఐద్వా సంఘంలో సభ్యులుగా చేరి, తమ సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు, పోరాటాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా భవిష్యత్తులో మరిన్ని ఉద్యమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐద్వా మండల కార్యదర్శి కొండ అనురాధ, శాఖ కార్యదర్శి కమ్మపాటి లక్ష్మి, అధ్యక్షురాలు వెలుగు పున్నమ్మ, నాయకురాలు రుద్రాక్ష హేమలత, నాంచారమ్మ, యాదమ్మ, పార్వతమ్మ, అంజమ్మ, అలివేలు, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## గోరెంకలపల్లి గ్రామ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

### ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

### గోరెంకలపల్లి లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

నల్లగొండ బ్యూరో, ఏప్రిల్ 2 (వార్తా వేదిక సూర్య )



నకిరేకల్ మండలం గోరెంకలపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రారంభించారు. అనంతరం గ్రామంలో నిర్వహించిన గ్రామ సభ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..గ్రామ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. రైతులకు మద్దతుగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం ద్వారా వారికి సరైన ధర లభించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అలాగే గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ విగ్రహం, ఛత్రపతి శివాజీ విగ్రహాల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి, ఈ విగ్రహాలు యువతకు ప్రేరణగా నిలుస్తాయని అన్నారు. అనంతరం నకిరేకల్ పట్టణంలోని చీమలగడ్డ ప్రాంతంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ ఎన్. ప్రేమ్ కరణ్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పున్న కైలాష్ నేత, మార్కెట్ చైర్మన్ గుత్తా మంజుల మాధవ్ రెడ్డి , మున్సిపాలిటీ చైర్మన్ చెవుగోని రజిత శ్రీనివాస్, స్థానిక ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు, నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## బాలల హక్కుల పరిరక్షణ వేదిక (సిఆర్పిఎఫ్ )జిల్లా సహాయ కార్యదర్శిగా పొతెం కరుణాకర్

దేవరకొండ ఏప్రిల్ 2 ( వార్తా వేదిక సూర్య ):-

బాలల హక్కుల పరిరక్షణ వేదిక నల్లగొండ జిల్లా సహాయ కార్యదర్శిగా పి. ఏ. పల్లి మండల కేంద్రానికి చెందిన పొతెం కరుణాకర్ ను రాష్ట్ర కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది

పొతెం కరుణాకర్ మాట్లాడుతూ జిల్లాలో బాలకర్మిక వ్యవస్థ నిర్మూలనకై బాలల వెట్టిచాకిరీ నిర్మూలన బాల్యవివాహాల నిర్మూలన వంటి వాటి నిర్మూలనకై పాటు పడతానని ఆయన అన్నారు ఈ ఎన్నికకు సహకరించిన ఏంవిఎఫ్ చైర్మన్ ఆర్ వెంకట్ రెడ్డి సిఆర్పిఎఫ్ రాష్ట్ర కన్వీనర్ గంజి వేణుగోపాల్ రాష్ట్ర నాయకులు ఎర్ర శివరాజు జిల్లా నాయకులు జిల్లా శ్యాంసన్ మెరుగు పెద్దయ్య యాదవ్ శోభరాణి విజయలక్ష్మి లలిత వినోద తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ భిల్యా నాయక్

దేవరకొండ ఏప్రిల్ 2 ( వార్త వేడుక సూర్య):-



చందంపేట మండలం మోత్య తండాలో రాంబాబు- హన్సిక వివాహ రిసెప్షన్ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ భిల్యా నాయక్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టిక్కులాల్,గోవర్ధన్,చందు,జబ్బర్ లాల్,హరి నాయక్,సీతారాం జైపాల్ నాయక్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు

## పగిళ్ళ చంద్రమ్మ మృతి బాధాకరం

**-బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్**

దేవరకొండ ఏప్రిల్ 2 ( వార్త వేదిక సూర్య):-



కొండమల్లెపల్లి పట్టణంలోనీ డ్రై క్లినిక్ పగిళ్ల శోభన్ తల్లి పగిళ్ల చంద్రమ్మ మృతి బాధాకరం అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. గురువారం కొండమల్లేపల్లి పట్టణంలో చంద్రమ్మ దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొని ఆమె చిత్ర పటానికి పూల మాల వేసి నివాళు లర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రమ్మ ఆత్మకు శాంతి చేకూర్చాలని ఆయన భగవంతుని ప్రార్థించారు. ఆమె మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ ముత్యాల సర్వయ్య, మాజీ రైతు బంధు అధ్యక్షులు కేసాని లింగా రెడ్డి, బిఆర్ ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు, చెన్నారం సర్పంచ్ రమావత్ తులసిరామ్, కేతావత్ శంకర్, వడత్య బాలు తదితరులు పాల్గొన్నారు

## భీమనపల్లిలో గ్రామ సభ

దేవరకొండ ఏప్రిల్ 2 ( వార్త వేదిక సూర్య):



గుడిపల్లి మండల పరిధిలోని భీమనపల్లి గ్రామంలో గ్రామ సభను నిర్వహించారు. గ్రామ సర్పంచ్ కసిరెడ్డి శ్రావణి శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో గ్రామపంచాయతీ సెక్రటరీ శంకర్, మండల రెవెన్యూ అధికారి సత్యరాజ్ ఉపసర్పంచ్ పల్లేటి సైదులు తదితరులు హాజరయ్యారు. సభలో గ్రామ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై చర్చ జరిగింది. తాగునీటి సమస్య, పారిశుధ్యం, రహదారుల అభివృద్ధి, వీధి దీపాల ఏర్పాటు, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల వంటి అంశాలను ప్రధానంగా ప్రస్తావించారు. అలాగే పింఛన్లు, రేషన్, ప్రభుత్వ పథకాల అమలు, రైతులకు సంబంధించిన సమస్యలు, పాఠశాలల అభివృద్ధి అంశాలపై కూడా చర్చించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కసిరెడ్డి శ్రావణి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ ప్రజల సమస్యలను పరిష్కరించడానికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. గ్రామ అభివృద్ధి కోసం ప్రజల సహకారం అవసరమని పేర్కొన్నారు. అధికారులు ప్రజల నుంచి అభిప్రాయాలు స్వీకరించి, సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సమావేశంలో గ్రామ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఆశా వర్కర్లు, వార్డు మెంబర్లు మరియు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

దేవరకొండ ఏప్రిల్ 2 ( వార్త వేదిక సూర్య):-

చందంపేట మండలం మోత్య తండాలో రాంబాబు- హన్సిక వివాహ రిసెప్షన్ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు

# రాష్ట్రంలో కొత్తగా 2 లక్షల మందికి పెన్షన్లు మంజూరు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయం

### నియోజకవర్గానికి 3500 చొప్పున 4 లక్షల ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని నిర్ణయం

### రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి.

### ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో ప్రభుత్వ అభివృద్ధి పై అవగాహనతో పాటు, ప్రజా సమస్యల పరిష్కారం.





నల్లగొండ బ్యూరో, ఏప్రిల్ 2 (వార్తా వేదిక సూర్య )

ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఏప్రిల్ 2 న రాష్ట్రవ్యాప్తంగా గ్రామసభలు ప్రారంభమయ్యాయి. గురువారం నల్గొండ జిల్లా, చిట్యాల మండలం, ఊరుమడ్ల గ్రామంలో గ్రామ సర్పంచ్ భాను శ్రీ అధ్యక్షతన నిర్వహించిన గ్రామ సభకు రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ప్రభుత్వ విప్ ,నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం, జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్లు హాజరయ్యారు. గ్రామసభలో రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ, మండల, జిల్లా, రాష్ట్రస్థాయిలో 99 రోజుల ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక సందర్భంగా గత రెండు సంవత్సరాలలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాల లబ్ధిని ప్రజలకు వివరిస్తూ ప్రజల సమస్యలను తీర్చేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతున్నదని తెలిపారు. ప్రజా సంక్షేమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం గత నెల 30న రాష్ట్ర బడ్జెట్ ను ఆమోదించుకున్న విషయం తెలిసిందేనని, రాష్ట్రంలో కొత్తగా 2 లక్షల మందికి పెన్షన్లు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని, అలాగే నియోజకవర్గానికి 3500 చొప్పున రాష్ట్రవ్యాప్తంగా 4 లక్షల ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిపారు. ఈ విడతన ఇదివరకే బేస్మెంట్ వేసుకున్న వారికి, పిల్లర్లు వేసుకున్న వారికి కూడా ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చేందుకు ప్రభుత్వం నిర్ణయించినట్లు వెల్లడించారు. విద్యాభివృద్ధిలో భాగంగా నియోజకవర్గానికి ఒక తెలంగాణ మోడల్ స్కూల్ ను ఏర్పాటు చేస్తున్నామని, ఉరుమడ్ల గ్రామంలో తెలంగాణ మోడల్ స్కూల్ ఏర్పాటుకు అవసరమైన మౌలిక సదుపాయాలు, సీసీ రహదారులు అన్ని సౌకర్యాలు ఉన్నందున మోడల్ స్కూలును ఏర్పాటు చేయాలని ప్రభుత్వ విప్ వేముల వీరేశంతో కోరారు. ఉరుమడ్ల గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని, సీసీ రోడ్లు, కమ్యూనిటీ హాల్స్ నిర్మించామని, రెండు అంగన్వాడీ భవనాలు పూర్తి చేశామని, రెండున్నర కోట్ల రూపాయలతో చెరువును పటిష్టం చేశామని, రెండు కోట్ల రూపాయలతో గ్రామానికి బీటీ రహదారి మంజూరు అయిందని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రభుత్వ సంస్థలను, సౌకర్యాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రానున్న సంవత్సర కాలంలో ప్రజలకు సంబంధించి మిగిలిపోయిన సమస్య లన్నీ పరిష్కరిస్తామన్నారు. గతంలో గ్రామంలో 11 మంది ఎస్సీలకు భూము లు ఇవ్వడం జరిగిందని, అయితే దారిలేనందున ప్రత్యామ్నాయంగా మరో భూమిని కేటాయించడం జరిగిందని త్వరితగతిన మా భూమిని లబ్ధిదారులకు ఇప్పించే ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ తో కోరారు. ప్రభుత్వ విప్, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం మాట్లాడుతూ.. రాష్ట్రప్రభుత్వం గడచిన 2 సంవత్సరాలుగా క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటూ ప్రజల అభివృద్ధి, సంక్షేమానికి వివిధ రకాల కార్యక్రమాలు అమలు చేస్తున్నదని, ఉచిత విద్యుత్, 500 రూపాయలకే సిలిండర్ ,సన్న బియ్యం, తదితర పథకాలను 6 గ్యారంటీలను అమలు చేస్తున్నదని తెలిపారు. ఇంకా చాలామంది అర్హులైన వారికి రేషన్ కార్డులు రావాల్సి ఉందని, వాటిని కూడా ప్రభుత్వం మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఉరుమడ్ల గ్రామంలో చెరువులు, రహదారులు అన్నింటిని అభివృద్ధి చేసుకోవడం జరిగిందని, ఉరుమడ్ల గ్రామ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ.. ప్రజాపాలన -ప్రగతి ప్రణాళిక లో భాగంగా మార్చి 6 న ప్రారంభమైన కార్యక్రమం మార్చి 15 వరకు పరిశుభ్రత, ఫైళ్ల క్లియరెన్స్ జరిగిందని, అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో వివిధ పథకాల కింద లబ్దిదారుల వివరాలను సేకరించడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇందిరా మహిళ శక్తి పథకం,మహిళకు ఉచిత బస్సు, రేషన్ కార్డులు, సన్న బియ్యం పండించిన రైతులకు 500 రూపాయల బోనస్ వంటివి ఇదివరకే ఇవ్వడం జరిగిందని తెలిపారు. నూతన పథకాల లో భాగంగా పాఠశాల, ఇంటర్ విద్యార్థులకు అల్పాహారం, అన్ని వర్గాల ప్రజలకు జీవిత బీమా పథకం, దివ్యాంగులకు మోటారు బ్యాటరీ సైకిళ్లు, రైతులకు మేలైన వంగడాలు ఇస్తున్నామని, ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక సందర్భంగా నిర్వహిస్తున్న గ్రామసభలలో ఆయా పథకాల కింద లబ్ధి పొందిన లబ్ధిదారుల వివరాలన్నిటిని చదివి వినిపించడమే గాక, గ్రామంలో సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టడం జరుగుతున్నదని వెల్లడించారు. అంతకుముందు గ్రామ సర్పంచ్ భానుప్రియ అధ్యక్షతన గ్రామసభ ను ప్రారంభించి రాష్ట్ర ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి ,చిట్యాల మున్సిపల్ చైర్మన్ పందిరి గీత, తహసిల్దార్ విజయ, ఎంపీడీవో జయలక్ష్మి, గ్రామ ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు, మండల స్థాయి అధికారులు, తదితరులు హాజరయ్యారు. అంతకుముందు ఉరుమడ్ల గ్రామ శివారులో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దాన్యం కొనుగోలు కేంద్రాన్ని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ప్రభుత్వ విప్ నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్లు ప్రారంభించారు.

# రాష్ట్ర అభివృద్ధిలో మహిళలను భాగస్వాములను చేయడమే మా ప్రభుత్వ లక్ష్యం





## మహిళా సాధికారతే మా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం : నేనావత్ బాలు నాయక్

దేవరకొండ ఏప్రిల్ 2 ( వార్తా వేదిక సూర్య):-

దేవరకొండ మండలంలోని వడ్త్యా తండాలో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుండి మంజూరైన □10. 00లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న మహిళా సమాఖ్య సంఘ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ మహిళల సాధికారతకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలు ఆర్థికంగా మరింత బలపడాలని ఆయన అన్నారు. గ్రామ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమని పేర్కొంటూ, ఈ భవనం ద్వారా మహిళా సంఘాల సమావేశాలు, శిక్షణ కార్యక్రమాలు మరియు ఇతర సామాక కార్యక్రమాలు నిర్వహించడానికి అనుకూలంగా ఉంటుందని తెలిపారు. మహాలక్ష్మి ఉచిత బస్సు పథకంలో భాగంగా టీజీఎస్ఆర్టీసీ (టీజీఎస్ ఆర్ టి సి ) బస్సుల్లో మహిళలు 290 కోట్ల ఉచిత ప్రయాణాలు పూర్తి చేయడం గర్వకారణం. ఈ పథకం ద్వారా దాదాపు □10,000 కోట్ల ప్రయాణ భారం తగ్గి, అది నేరుగా కుటుంబాల పొదుపుగా మారింది. ఈ 290 కోట్ల ఉచిత ప్రయాణాలు, □10,000 కోట్ల ఆదా కేవలం అంకెలు మాత్రమే కాదు, అవి ఒక తల్లి మందుల ఖర్చు, ఒక కూతురు చదువుకు ఆసరా, ఒక పేద కుటుంబానికి ఆర్థిక భరోసా. అనంతరం ముదిగొండ గ్రామానికి చెందిన మరుపాకల యాదగిరి గారు ఇటీవల తాటిచెట్టు మీద నుండి కిందపడి తీవ్ర గాయలై ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న సందర్భంగా వారిని పరామర్శించి, ప్రభుత్వం నుండి ఆదుకుంటాం అని భరోసా కల్పించారు ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మధుసూదన్ రెడ్డి, ఎంపీడీఓ పార్వతి, డి ఇ నాగేష్, ఏ ఇ లు రాజేష్, శంకర్,స్థానిక సర్పంచ్ జగన్ నాయక్,పంచాయతీ కార్యదర్శి నమ్రజా,మాజీ ఎంపీటీసీ బిక్కు నాయక్,సీనియర్ నాయకులు నర్యా నాయక్ శంకర్ నాయక్,సత్యం ప్రజాప్రతినిధులు,మహిళా సంఘాల సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు



## శ్రీసాయి కాటన్ ఇండస్ట్రియల్ భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర

దేవరకొండ ఏప్రిల్ 2 (వార్త వేదిక సూర్య):-

చందంపేట మండలం గన్నెర్లపల్లి గెట్ వద్ద నూతనంగా నిర్మిస్తున్న శ్రీసాయి కాటన్ ఇండస్ట్రియల్ నిర్మాణం భూమి పూజ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల ప్రాంతంలో కాటన్ మిల్ ఏర్పాటు చేయడం అభినందనీయం అని ఆయన అన్నారు. పత్తి రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు టీవీఎన్ రెడ్డి , కేతావత్ శంకర్ నాయక్, బొడ్డుపల్లి కృష్ణ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు

## వివాహ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్

దేవరకొండ ఏప్రిల్ 2 ( వార్తా వేదిక సూర్య):-



డిండి మండలంలోని చెర్కుపల్లి గ్రామానికి చెందిన బొడ్డు చిట్టెమ్మ - పాండు కుమారుడు వివాహ వేడుక మహోత్సవ కార్యక్రమంలో భాగంగా గురువారం డిండి చెర్కుపల్లి గేట్ శ్రీ రాఘవేంద్ర ఫంక్షన్ హాల్ లో జరిగిన వివాహ వేడుక మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని, నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక

# ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక..

### గ్రామీణ సమస్యల పరిష్కారమే లక్ష్యం : నేనావత్ బాలు నాయక్

దేవరకొండ ఏప్రిల్ 2 ( వార్త వేదిక సూర్య ):-

పంచాయతీ రాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యాచరణ ప్రకణాళిక కార్యక్రమంలో భాగంగా నేడు కొండభీమన పల్లి గ్రామంలో నిర్వహించిన గ్రామ సభ లో అన్ని శాఖల అధికారులతో కలిసి పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

ప్రజా ప్రభుత్వం సేవాభావంతో పనిచేస్తూ, సంక్షేమం, అభివృద్ధి రెండింటినీ సమతుల్యంగా ముందుకు తీసుకెళ్తోంది.

ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక" ద్వారా ప్రజల సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టి, పథకాలను అర్హులకు చేరవేస్తోంది.

తెలంగాణ రైజింగ్ -- 2047" లక్ష్యంతో రాష్ట్రాన్ని దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దాలని సంకల్పంతో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోంది

మహాలక్ష్మి - ఉచిత బస్సు సౌకర్యం, □ 500 కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, రేషన్ కార్డులు, సన్నబియ్యం,



ఇందిరమ్మ ఇళ్ళు, మహిళా సాధికారత వంటి పథకాలు అర్హులకు చేరేలా ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ జాముయ మాధవ రెడ్డి,దేవరకొండ ఆర్డీవో రమణా రెడ్డి,డీస్పీ శ్రీనివాస్ రావు,తహసీల్దార్ మధుసూదన్ రెడ్డి, ఎంపీడీఓ పార్వతి, ఏ డి ఏ శ్రీలక్ష్మి,సీఐ వెంకట్ రెడ్డి,సర్పంచ్ శ్రీను,మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు

# త్రిపుర గవర్నర్ కు ఘన స్వాగతం..!

నల్గొండ టౌన్ ఏప్రిల్ 2 /వార్తావేదిక సూర్య/

నల్గొండ జిల్లా కేంద్రానికి వచ్చిన త్రిపుర రాష్ట్ర గవర్నర్ ఎన్ .ఇంద్రసేనారెడ్డికి రోడ్లు భవనాల అతిథి గృహం వద్ద అధికారులు, ప్రజాప్రతినిధులు స్వాగతం పలికారు

నల్గొండ జిల్లా కేంద్రానికి వచ్చిన త్రిపుర రాష్ట్ర గవర్నర్ ఎన్ .ఇంద్రసేనారెడ్డికి రోడ్లు భవనాల అతిథి గృహం వద్ద అధికారులు, ప్రజాప్రతినిధులు స్వాగతం పలికారు . గురువారం నల్గొండ జిల్లా కేంద్రంలో ఒక ప్రైవేట్ కార్యక్రమానికి హాజరయ్యే నిమిత్తం జిల్లా కేంద్రానికి వచ్చిన త్రిపుర రాష్ట్ర గవర్నర్ ఎన్. ఇంద్రసేనారెడ్డికి రోడ్లు, భవనాల అతిథి గృహం వద్ద రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, జిల్లా కలెక్టర్ బి .చంద్రశేఖర్, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర



పవార్, స్థానిక సంస్థల ఇన్చార్జి అదనపు కలెక్టర్ వై అశోక్ రెడ్డి నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి లు పుష్పగుచ్చాలు అందజేసి ఘన స్వాగతం పలికారు.

## ఈరోజు నల్గొండ సర్కిల్ ఆఫీస్ ముందు ఆర్టిజన్ JAC వంటా - వార్పు నిరసన

నల్గొండ టౌన్ ఏప్రిల్ 2 /వార్త వేదిక సూర్య/



తెలంగాణ ఎలక్ట్రిసిటీబి ఎంప్లాయిస్ 1104 యూనియన్ ప్రాంతీయ కార్యదర్శి మరియు రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ నిమ్మ చెట్ల వెంకటయ్య పాల్గొని ప్రసంగిస్తూ

ఆర్టిజన్ కార్మిక సోదరుల న్యాయమైన డిమాండ్లపై మేనేజ్మెంట్ వెంటనే చర్చించి డిమాండ్లు పరిష్కరించాలని లేనిచో వారు చేపట్టే కార్యక్రమాలకు మరియు ఈనెల 8 నుండి జరిగే నిరవధిక సమ్మె కు 11 0 4 యూనియన్ సంపూర్ణ మద్దతు ఇస్తుందని తెలియజేసినారు. అదేవిధంగా 1104 యూనియన్ లో ఉన్న కార్మిక సోదరులందరూ జేఏసీ కార్యక్రమాల్లో పాల్గొనాలి సమస్యలు సాధించేవరకు పోరాటం చేయాలని పిలుపునిచ్చినారు ఈ కార్యక్రమంలో జిల్లా 1104 యూనియన్ కార్యక అధ్యక్షులు శ్రీ తూడు శ్రీనివాస్ గారు మరియు నల్గొండ డివిజన్ అధ్యక్షులు పురం రాంబాబు పాల్గొన్నారు

# గుడ్ ఫ్రైడే సమస్త మానవాళికి పాప విమోచన

## బిషప్ డా దుర్గం ప్రభాకర్ బేతెస్థ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు

## తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి

నల్లగొండ బ్యూరో, ఏప్రిల్ 2 (వార్తా వేదిక సూర్య )

సూర్యాపేట పట్టణ కేంద్రం లోని 4 వ వార్డు బేతెస్థ ప్రార్ధన మందిరంలో ఘనంగా గుడ్ ఫ్రైడే ఆరాధనా నిర్వహించారు. ఈ సందర్భంగా బేతెస్థ మినిస్ట్రీస్ ఫౌండర్ మరియు తెలంగాణ రాష్ట్ర క్రైస్తవ మైనారిటీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బిషప్ డా దుర్గం ప్రభాకర్ మాట్లాడుతూ.. క్రీస్తూ శిలువలో ప్రేమ ను గూర్చి ప్రపంచానికి బోధించారు అనీ .గుడ్ ఫ్రైడే అనగా షక్రీస్తును శిలువ వెయ్యటం, కల్వరి కొండ వద్ద అతని మరణం, జ్ఞాపకాలను గుర్తుచేసుకొనేషక్రైస్తవమతషవిశ్వాసకులకి, ప్రపంచ మానవాళికి గొప్ప రక్షణ దినం అనీ, ఈ పవిత్ర వారం సమయంలో పవిత్రమైన మూడు రోజులలో భాగంగాషఈస్టర్షఆదివారానికి ముందు వచ్చేషశుక్రవారంషరోజున యేసు క్రీస్తూ మానవాళి పాపములు క్షమించబడుటకొరకు తన్ను తాను శిలువ మరణం కొరకు తన ప్రాణంను అర్పించుకొన్నాడనీ , తరచుగా పాసోవర్ పై యూదుల అభిప్రాయంతో సరిగ్గా సరిపోలుతుందనీ . దీనిని ఫ్రైడే అని కూడా పిలువబడుతుందనీ ,క్రీస్తు సువార్తల ఆధారంగా క్రీస్తును శిలువ వెయ్యటం శుక్రవారమే జరిగిందనీ. రెండు వేర్వేరు సమూహాలచే గుడ్ ఫ్రైడే యొక్క సంవత్సరం సా.శ. 33 గా అంచనా వెయ్యబడింది, వాస్తవానికి బైబిలికల్, జూలియన్ క్యాలెండర్ల మధ్య ఉన్న వ్యత్యాసాలు,చంద్రవంక ద్వారా ఐజాక్ న్యూటన్ అనే ఖగోలా శాస్త్ర వేత్తచే





సా.శ. 34 గా చెప్పబడింది.మూడవ విధానం ఏంటంటే, శిలువ వేసినప్పుడు చంద్రుని కాంతి తగ్గిపోయి చీకటి అవ్వటం, అదే తేదీన అనగా శుక్రవారం ఏప్రిల్ 3, సా.శ. 33 న గ్రహణం ఏర్పడటం (2:20 చట్టాలలో "మూన్ ఆఫ్ బ్లడ్" పై అపోస్తిల్ పీటర్ యొక్క సూచనతో సంబంధం కలిగి ఉంటుందనీ ) ఈ ఆధారంగా చెప్పబడిన ఒక పూర్తి వైవిధ్యమైన ఖగోళపరమైన విధానం సమస్త మానవాళి చేసిన పాపాల కోసం ఆయన సిలువపై ప్రాణాలు అర్పించారు అనీ , సైన్ట్ ఫిక్ గా మరియు బైబిలికల్ గా ఋజువు చేయబడిందని. తిరిగి మూడో రోజు సమాధి నుంచి యేసు క్రీస్తూ లేచాడనీ. ఆయన పొరుగువారిని ప్రేమించాలని వారి తప్పులను క్షమించాలంటూ తాను భూమిపై జీవించిన రోజుల్లో బోధనలు చేశారనీ అన్నారు.



## మోత్కూర్ నియోజకవర్గ సాధనలో ముందుంటా

### తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్

మోత్కూరు ,ఏప్రిల్ 02 (వార్తా వేదిక సూర్య):

రాబోయే అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజనలో మోత్కూర్ నియోజకవర్గ సాధన కోసం ఈ ప్రాంత బిడ్డగా తాను ముందుంటానని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు . గురువారం మున్సిపల్ కేంద్రంలోని ఎల్.ఎన్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో మోత్కూర్ నియోజవర్గ సాధన సమితి ఆధ్వర్యంలో మోత్కూర్, గుండాల, అడ్డగూడూరు, ఆత్మకూర్ (ఎం) మండలాలకు చెందిన అన్ని రాజకీయ పక్షాల నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే సామేల్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సామేల్ మాట్లాడుతూ తాను ఈ ప్రాంతంలో పుట్టి , ఇక్కడే చదివానని, ఈ ప్రాంతం పై మక్కువతో మోత్కూర్ నియోజకవర్గ సాధన కోసం రాజకీయాలకతీతంగా కృషి చేసినందుకు తన వంతు సహకారం అందిస్తానన్నారు. గతంలో నియోజకవర్గాల పునర్విభజన లో మోత్కూర్, అడ్డగూడూర్ మండలాలు తుంగతుర్తి నియోజకవర్గంలో కలవగా ,ఆత్మకూరు, గుండాల మండలాలు ఆలేరు నియోజకవర్గంలో కలిసి ఈ ప్రాంత అభివృద్ధి, రాజకీయ ఆస్తిత్వం కొంతమేరకు దెబ్బతిందన్నారు. ఇకనైనా మోత్కూర్ నియోజకవర్గం సాధించుకునేందుకు మంత్రులు, సీఎం రేవంత్ వద్దకు తన ఆధ్వర్యంలో తీసుకెళ్లి స్వయంగా ఒప్పించి నియోజకవర్గాన్ని సాధించే దిశగా కృషి చేద్దమన్నారు . ఈ సందర్భంగా ఆయా రాజకీయ పార్టీల నాయకులు, ఉద్యమ కారులు,పాత్రికేయులు, పలు సంఘాల నాయకులు నియోజకవర్గ సాధన పై తమ అభిప్రాయాలను వెలిబుచ్చారు.పార్లమెంట్ లో బిల్లు పాస్ అనంతరం డీ లిమిటేషన్ కమిటీ తో పాటు ఎమ్మెల్యే, ఎంపీ,కలెక్టర్, కేంద్ర మంత్రులకు, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వం కి వినతి పత్రాలు అందించాలన్నారు.త్వరలోనే కార్యాచరణ రూపొందించి నియోజకవర్గ సాధనలో ప్రజలను భాగస్వాములు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సీనియర్ జర్నలిస్టు కాయితాల నర్సిరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి,మార్కెట్ చైర్మన్ నూనెముంతల విమల వెంకటేశ్వర్లు,మాజీ మార్కెట్ చైర్మన్ లు మందడి రామకృష్ణారెడ్డి, చిప్పలపల్లి మహేంద్రనాథ్,బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మురళీధర్ రెడ్డి, ప్రముఖ న్యాయవాది రహీం,తెలంగాణ ఉద్యమ గేయ రచయితలు అభినయ శ్రీనివాస్, కోదారి శ్రీనివాస్,అఖిలపక్షం నాయకులు పైళ్ల సోమిరెడ్డి, డా గుర్రం లక్ష్మి నర్సింహారెడ్డి, వంగాల సత్యనారాయణ, మర్రి అనిల్, గుజ్జ సోమనర్సయ్య,ఎం డి ఖలీల్,పొన్నెబొయిన రమేష్,జంగ శ్రీను, కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి,గుండగొని రామచంద్రు,ఎన్ జోజి, యాణాల దామోదర్ రెడ్డి, చెడే చంద్రయ్య,బొల్లు యాదగిరి, బుర్రు అనిల్,రాజు,సత్యం గౌడ్,బుర్ర శ్రీనివాస్,బొట్టు అబ్బయ్య,కురాకుల వెంకన్న, సూరారం యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ విజయోత్సవ సందర్భంగా ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు

చౌటుప్పల్ ఏప్రిల్ 2 వార్తా వేదిక సూర్య



చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని చిన్న కొండూరులో మారుతి నగర్ లో ఉన్న శ్రీ తిరుమల ఆంజనేయ స్వామి దేవాలయంలో గురువారం హనుమాన్ విజయోత్సవ ర్యాలీ సందర్భంగా ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అభిషేక కార్యక్రమం వేద పండితుల మంత్రోచ్చారణలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపల్ చైర్ పర్సన్ మోగుదాల పావని రమేష్ గౌడ్ పాల్గొని ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆంజనేయ స్వామి ఆశీర్వాదంతో మున్సిపాలిటీ ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ యొక్క కార్యక్రమంలో దేవస్థానం పాలకవర్గం గౌరవ అధ్యక్షులు ముత్యాల భూపాల్ రెడ్డి, అధ్యక్షులు ఉప్పు ఆంజనేయులు, ఉపాధ్యక్షులు అన్నమోని చంద్రయ్య, ప్రధాన కార్యదర్శి పోలోజు శ్రీనివాస్, కోశాధికారి పోలోజు శ్రీనివాస్ చారి, సభ్యులు మండే మల్లేష్, కలకుంట్ల శివ, సుంకి రవి, కర్నాటి జనార్ధన్, పాలాది రఘుపతి, నామని వీరేశం, గుర్రం బాలరాజు, ఎక్కలదేవి శివ, గజ్జల రాజు,బిర్రు శ్రీహరి, సుంకి లావణ్య, స్వరూప, కాంగ్రెస్ పార్టీ నాయకులు పబ్బు శ్రీకాంత్, సుర్కంటి బాలకృష్ణారెడ్డి, దేవస్థానం పూజారి బొల్లోజు విష్ణు చారి, పాత్రికేయులు హనుమంత్ రెడ్డి, ఎర్రసాని సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మోత్కూరును సుందరీకరణ చేయడమే లక్ష్యం

## ఎమ్మెల్యే సామేల్

మోత్కూరు, ఏప్రిల్ 02 (వార్తా వేదిక సూర్య ):

మోత్కూరు మున్సిపాలిటీని సుందరీ కరణ చేయడమే తన ముందున్న లక్ష్మని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ అన్నారు. గురువారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మోత్కూరు మున్సిపల్ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన సభకు ఆయన ముఖ్యఅతిథికి పాల్గొని మాట్లాడుతూ తాను ఎమ్మెల్యే కాకముందు మోత్కూరు మున్సిపాలిటీ బొందల గడ్డ లా రోడ్లు ఉండేవని తాను ఎమ్మెల్యే అయ్యాక కొత్త బస్టాండ్ నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. అదేవిధంగా అంగడి బజార్ కు వెళ్లాలంటే రోడ్డు అధ్వానంగా ఉండేదని నేడు సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టమన్నారు. బృందావన్ కాల్వ లో మురుగు నీరు చేరి ఈగల దోమలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తమ దృష్టికి ప్రజలు తీసుకురావడంతో ఇటీవల ఈ కాల్వకు 1.80 (ఒక కోటి 80 లక్షలు ) నిధులు మంజూరయ్యాయని చెప్పారు. మోత్కూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అన్ని వసతులు కల్పించడం లక్ష్యంతోనే 24 గంటలు వైద్యులు అందుబాటులో ఉండాలని తాను తన సూచనలను జిల్లా అధికారులు స్పందించి 24 గంటలు వైద్యులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నారన్నారు. ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల ఆసుపత్రి గా మార్చేందుకు ప్రతిపాదనలు పంపామని త్వరలో ఉప్పెపడకల ఆసుపత్రి మంజూరు కానున్నదని అన్నారు. అడ్డగూడూరు మండలం డి . రేపాక. గ్రామంలో ఇండస్ట్రియల్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తున్నామని, ఈ ఇండస్ట్రియల్ ఫ్యాక్టరీ ఏర్పడినట్లయితే ఈ ప్రాంత నిరుద్యోగ యువతకు ఉపాధి లభిస్తుందని పేర్కొన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని డ్రైవర్ కాలనీ, రాజన్న గూడెం మారెగూడెం జామ చెట్ల బావి కొండాపురం సిసి, బీటీ రోడ్లను ఏర్పాటు చేస్తానని, బుజిలాపురం గ్రామంలో డబల్ రోడ్డు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మోత్కూరు మున్సిపాలిటీకి 165 ఇండ్లు మంజూరైయ్యాయని, ఇందులో నిర్మాణం చేసుకొని 27 ఏళ్ల నిర్మాణాలకు



ప్రొసీడింగ్ కాపీలను లబ్ధిదారులకు అందజేశారు. వేసవిలో రైతులు ఇబ్బందులు పడకుండా బిక్కెరు వాగులలోకి 20 రోజుల క్రితమే గంధ మల్ల రిజర్వాయర్ నుండి నీరు వదిలినట్లు తెలిపారు. అంగన్వాడి, ఆశ వర్కర్లు 15వేల పోస్టులను రాష్ట్ర ప్రభుత్వం నియమించనున్నట్లు చెప్పారు.

అంగన్వాడి చిన్నారులకు పౌష్టికాహారం, ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుంధని తెలిపారు. గడ్డి మందు వల్ల అనేకమంది యువకులు , రైతులు చనిపోతున్నారని ఈ మందును రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి పంపించిందన్నారు.దేశంలో ఎక్కడలేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రజాపాలన ప్రభుత్వంలో సన్న బియ్యం అందిస్తుందన్నారు. పేదల కోసం నిరంతరం సంక్షేమ పథకాలు అందిస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలని కోరారు.

మున్సిపల్ కమీషనర్ కే సతీష్ కుమార్, మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం స్వప్న, వైస్ చైర్మన్ పల్లెర్ల వెంకన్న, కౌన్సిలర్లు కురిమిళ్ల ప్రమీల, సుల్తాన్ స్వామి ,కొండ శోభ, మొగుళ్ల అనురాధ, గనగాని శైలజ, పన్నాల శ్రీవిద్య, బి సు శ్రీకాంత్, నల్ల మధు, కారు పోతుల వెంకన్న, మెంట రమణ తదితరులు పాల్గొన్నారు. చలివేంద్రం ప్రారంభం . మున్సిపల్ పరిధిలోని చెరువు కట్ట వద్ద మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం స్వప్న ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ఎమ్మెల్యే సామేల్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల దహార్తిని తీర్చేందుకు మున్సిపల్ చైర్ పర్సన్ స్వప్న ముందుకు రావడం అభినందనీయమన్నారు.

# మహేశ్వరంలో గ్రామసభ నిర్వహించిన సర్పంచ్ మునగపాటి నవీన్

మహేశ్వరం ఏప్రిల్ 2 వార్త వేదిక సూర్య

మహేశ్వరం,గ్రామ పంచాయతీ కార్యాలయము మహేశ్వరం నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ప్రతీష్టాత్మకముగా చేపట్టిన ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమములో భాగముగా గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్, అధ్యక్షతన "ప్రజా పాలన --ప్రగతి ప్రణాళిక గ్రామ సభ సమావేశము" నిర్వహించడం జరిగింది. ఇట్టి గ్రామ సభ నందు ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగముగా గ్రామ పంచాయతీ మహేశ్వరంలోని లబ్దిదారులకు వచ్చే ప్రభుత్వ పథకాలకు సంభందించి, ఉచిత బస్సు, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, ఆసరా పెన్షన్లు, రేషన్ కార్డులకు, రైతు భరోసా, రైతు భీమా, సన్నరకం వడ్లకు బోనస్ వంటి వివిధ పథకాల గురించి గ్రామ ప్రజలకు తెలియపరుచనైనది మరియు ఇట్టి సమావేశము నందు లబ్దిదారులు ఇచ్చిన పిర్యాదులను స్వీకరించడము జరిగినది. అనంతరము గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్, మాట్లాడుతూ గ్రామ సభ యందు వచ్చిన ధరఖాస్తులను ప్రభుత్వము దృష్టికి తీసుకెళ్లి పరిష్కారము అయ్యే విధముగా చర్యలు తీసుకుంటామని తెలుపుతూ ,గ్రామములో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు ఎదురు కాకుండా మౌలిఖ వసతులు కల్పనకు కృషి చేస్తామని తెలిపారు. ఇట్టి కార్యక్రమము నందు ముఖ్య అతిథి గా మహేశ్వరం మార్కెట్ కమిటీ చైర్మెన్ సభావత్ కృష్ణ, పాల్గొని ప్రభుత్వము ద్వారా వచ్చే పథకాల గురించి వివరించినారు. అధెవిధముగా మహేశ్వరం గ్రామములో గుర్రం సావిత్రి, యొక్క ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశం



కార్యక్రమములో పాల్గొనడము జరిగింది. ఇట్టి కార్యక్రమము లో ఉప సర్పంచ్ శ్రీ జొరల రమేశ్ , వార్డు సభ్యులు తింగిరికారి బేబీ, పోల్కం సునీత, ఆవులకాడి కిష్టామ్మ, స్వర్ణగంటి సంజీవ, మహమ్మద్ ఆజం, కడమోని స్వాతి, వత్తుల శాలిని, కాకి పరమేష్, దిద్దెల శ్రీశైలం, ఆకుల వీరిబాబు, సున్నం స్వప్నా, జటావత్ రుకేష్, రెవెళ్ళ చంద్రమౌళి, శివగంగ ఆలయ కమిటీ ఛైర్మన్ అల్లే కుమార్ ,ఇందిరమ్మ కమిటీ సభ్యులు కర్రోల్ల రాములు , స్వర్ణగంటి సుబాష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మరియు కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కాకి ఈశ్వర్ ముదిరాజ్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ అల్లే బిక్షపతి ,బంగారి గల్ల లాజర్, వత్తుల రఘుపతి ,వివిధ శాఖల అధికారులు మరియు పంచాయతి కార్యదర్శి సుజాత ,గ్రామ పంచాయతి సిబ్బంది , గ్రామస్థులు పాల్గొనరు,

# గ్రామ సభల్లో రసాభాస... ఇచ్చిన హామీలపై గ్రామస్తుల ఆగ్రహం...

మొయినాబాద్ మున్సిపాలిటీ ఏప్రిల్ 02 (వార్తా వేదిక సూర్య )

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రణాళికలో భాగంగా మొయినాబాద్ మండల పరిధిలోని చిలుకూరు గ్రామసభ గురువారం రసభసగాసాగాయి స్థానిక సంస్థల ఎన్నికలు ముగిసిన తర్వాత మొట్టమొదటిసారిగా నిర్వహించిన గ్రామ సభలు పలు గ్రామాల్లో ఉద్రిక్త వాతావరణానికి దారితీశాయి. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు నెరవేర్చడం లేదని అధికారం లోకి వస్తే అవి చేస్తాం ఇవి చేస్తాం అంటూ ఎన్నికల్లోఇచ్చిన హామీల అమలుపై గ్రామస్తులు అధికారులను నిలదీయడంతో రసాభాసగా మారాయి.గ్రామ సభల్లో "ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల సంగతేంటి?" అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు . గ్రామాభివృద్ధి పనులు ఎక్కడివరకు వచ్చాయో వివరాలు చెప్పాలని డిమాండ్ చేశారు ప్రభుత్వం ద్వారా ప్రజల సమస్యల పరిష్కరించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామసభలు ఏర్పాటు చేయడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ జాకీర్ అహ్మద్

అన్నారు గురువారం మున్సిపల్ పరిధిలోని చిలుకూరు ఆయా గ్రామాల వార్డులలో గ్రామసభలను నిర్వహించడం జరిగిందన్నారు ఈ సందర్భంగా అన్నీ వార్డులలో వార్డ్ సభ్యులతో కలిసి సభలు ఏర్పాటు చేసి ప్రజల సమస్యలను తెలుసుకోవడం జరిగిందన్నారు అదేవిధంగా ప్రభుత్వము చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించామని సూచించారు ప్రజల ద్వారా సమస్యలను వినతి పత్రం ద్వారా స్వీకరించడం జరిగిందని తెలిపారు కొత్తగా



ఏర్పడిన మొయినాబాద్ మున్సిపల్ లోని మొత్తం 28 వార్డుల సభలు నిర్వహించి వార్డు సభ్యుల ద్వారా ప్రజల సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకు కృషి చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు ప్రజలు అభివృద్ధిలో సహకరించి తమకు కృషి చేయాలని అన్నారు అప్పుడే అభివృద్ధి కార్యక్రమాలతోనే మున్సిపల్ మరింత అభివృద్ధి చెంది ఆదర్శ మున్సిపల్ గా అవుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గరుగు రాజు ముదిరాజ్ ఫస్ట్ వార్డ్ కౌన్సిలర్ చదువు శ్రీలత రామచంద్ర ముదిరాజ్ 19వ వార్డు కౌన్సిలర్ కళ్లెంల జగపతి 20వ వార్డు కౌన్సిలర్ గునుగుర్తి శిరీష కిరణ్ 21వ వార్డు కౌన్సిలర్ గౌర అనసూయ నరసింహ . వార్డ్ ఆఫీసర్ అశోక్, వైద్య సిబ్బందులు వివిధ శాఖల అధికారులు. గ్రూప్ మహిళలు గ్రామ పెద్దలు అధికారులు తదితరులు పాల్గొన్నారు



## భవన నిర్మాణ కార్మికులకి సంక్షేమ నిధులు అందేటట్టు చూడాలి

నాంపల్లి ఏప్రిల్ 02(వార్త వేదిక సూర్య)

నల్లగొండ జిల్లా నాంపల్లి మండలం రేవళి గ్రామంలో భవన నిర్మాణ కార్మిక సంఘం సిఐటియు నూతన గ్రామ కమిటీ వేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ప్రజానాట్యమండలి మండల జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు రేవళి యాదయ్య పాల్గొని ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో శ్రమనే నమ్ముకుని పునాదులేసి అందమైన మేడలు ఆర్థిక స్తోమత లేక దుర్భరమైన జీవితాలు గడుపుతున్నారని ప్రభుత్వాలు మారిన వాళ్ళ బతుకులు మాత్రం వెలుగులు లేవని ప్రతిభవ నిర్మాణ కార్మికుడికి ప్రభుత్వ పథకాలు వర్తింపచేసి సంక్షేమ బోర్డులో ఉన్న నిధుల్ని అందరికీ అందే విధంగా చూడాలని ఆ నిధులను పక్కదారి పట్టకుండా సంక్షేమ బోర్డులో ఉన్నటువంటి డబ్బుల్ని భవన నిర్మాణ కార్మికుల పిల్లల చదువుల కోసం పెళ్లిల కోసం వాళ్ల పనిముట్ల కోసం ప్రభుత్వాలు ఖర్చు చేయాలని ఈ సందర్భంగా వారు అన్నారు కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ప్రమాదకరమైన నాలుగు లేబర్ కోట్లను తక్షణమే రద్దు చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు లిఅనంతరం నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షులు పగడాల మల్లేష్, ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీశైలం, ఉపాధ్యక్షులు, గంట యాదయ్య,సహాయ కార్యదర్శి కోన్ రెడ్డి చంద్రమౌళి, గోసుల శ్రీను, ఈదె వెంకటేష్, కోశాధికారి వంగురి చంద్రయ్య, కోట్ర యాదయ్య, మేకల సతీష్, పగడాల దేవయ్య, మరో 40 మందితో నుతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది

## మల్లపురాజుపల్లి లో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

నాంపల్లి ఏప్రిల్ 02 ( వార్త వేదిక సూర్య)



నల్లగొండ జిల్లా నాంపల్లి మండలం హనుమాన్ జయంతి సందర్బంగా మల్లపురాజుపల్లి గ్రామం శ్రీశ్రీశ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో హిందూవాహిని ఆధ్వర్యంలో భక్తి,శ్రద్దలతో ఘనంగా నిర్వహించారు.ఆంజనేయ స్వామి మూల విరాట్ కి పంచామృతాభిషేకం చేశారు, అనంతరం ఉత్సవ విగ్రహనికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్ద ప్రసాదాలు పంపిణి చేశారు. అనంతరం డీజే హనుమాన్, శ్రీరాముని భక్తి పాటలతో మల్లపురాజుపల్లి పుర విధులలో శోభయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు, మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## "శ్రీ వెంకట రమణ గ్రాండ్" హోటల్ ను త్రిపుర రాష్ట్ర గవర్నర్ నల్లు ఇంద్రసేనా రెడ్డి, మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తో కలిసి ప్రారంభించిన మంత్రి

నల్లగొండ బ్యూరో, ఏప్రిల్ 2 (వార్తా వేదిక సూర్య )



నల్లగొండలో అత్యున్నత ప్రమాణాలతో ఏర్పాటు చేసిన "శ్రీ వెంకట రమణ గ్రాండ్" హోటల్‌ను త్రిపుర రాష్ట్ర గవర్నర్ నల్లు ఇంద్రసేనా రెడ్డి, శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తో కలిసి మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. నల్లగొండ నగరం రోజురోజుకూ విస్తరిస్తున్న తరుణంలో, వచ్చే పర్యాటకులకు, స్థానికులకు నాణ్యమైన వసతి, రుచికరమైన భోజనాన్ని అందించేందుకు ఇలాంటి హోటళు రావడం శుభపరిణామం అని అన్నారు. అత్యాధునిక హంగులతో ఈ హోటల్‌ను అందుబాటులోకి తెచ్చిన మేనేజ్‌మెంట్ బృందానికి మరియు నిర్వాహకులకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

ఈ సంస్థ వ్యాపారపరంగా విజయవంతం కావాలని, నల్లగొండ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని మంత్రి ఆకాంక్షించారు.

## హనుమాన్ విజయోత్సవ ర్యాలీ

భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 2 ( వార్త వేదిక సూర్య)



పురపాలక కేంద్రంలో విశ్వహిందూ పరిషత్ , బజరంగ్ దళ్ సంయుక్త ఆధ్వర్యంలో హనుమాన్ విజయోత్సవ ర్యాలీ కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. స్థానిక మార్కండేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు . జై శ్రీరామ్ జైశ్రీరామ్ అంటూ నినాదాలు మారుమోగాయి. పట్టణ పురవీధుల్లో కాషాయ జెండాలు అలంకరించారు. ఈ కార్యక్రమంలో పోచంపల్లి మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశం, కౌన్సిలర్లు బాత్క లింగ స్వామి, రాపోలు కావ్య వేణు, కర్నాటి వరలక్ష్మి నరసింహ , శ్రీరామ్ లింగస్వామి, రావుల జంగయ్య, మాజీ కౌన్సిలర్ గుండు మధు, విశ్వహిందూ పరిషత్ మండల అధ్యక్షుడు కట్కం తుకారాం విశ్వహిందూ పరిషత్ జిల్లా గోరక్ష ప్రముఖ బల్ల దుర్వాసులు, బజరంగ్దళ్ అధ్యక్షులు దోర్నాల సతీష్ , మండల కన్వీనర్ కామిని మనోజ్ ,బజరంగ్దళ్ మండల ప్రధాన కార్యదర్శి సీత మణికంఠ , ప్రతినిధులు వి డం విష్ణు, జోగు లక్ష్మీనారాయణ , తవుటం ఉమాకాంత్, కస్తూరి అనిల్, చిలువేరు నరేందర్, చిలువేరు ఓం ప్రకాష్, కటకం నరహరి, రుద్ర పాండు, చిక్క విష్ణు , అభి, బాలు, భాను, తదితరులు పాల్గొన్నారు.

# బహుజన రాజ్య స్థాపకుడు సర్వాయి పాపన్న గౌడ్

- మోకుదెబ్బ జిల్లా అధ్యక్షులు గుల్లపల్లి వెంకటేష్ గౌడ్

- 316వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు



**యాదాద్రి భువనగిరి, ఏప్రిల్ 2 (వార్తా వేదిక సూర్య) :** అణగారిన వర్గాల రాజ్యాధికారం కోసం పోరాడి, భూస్వామ్య పీడనను అంతం చేసిన గొప్ప వీరుడు శ్రీశ్రీశ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని గౌడ జనహక్కుల పోరాట సమితి (మోకుదెబ్బ) యాదాద్రి జిల్లా అధ్యక్షులు గుల్లపల్లి వెంకటేష్ గౌడ్ కొనియాడారు. పాపన్న గౌడ్ 316వ వర్ధంతి సందర్భంగా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆయనకు వినమ్రంగా శతకోటి వందనాలు సమర్పిస్తూ నివాళులర్పించారు. ఈ సందర్భంగా వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ.. సబ్బండ బహుజన కులాలను ఐక్యం చేసి, మొఘలాయిల ఫ్యూడల్ పెత్తందారీ వ్యవస్థలను గడగడలాడించిన మహనీయుడు పాపన్న గౌడ్ అని అన్నారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ తో సమానమైన పరాక్రమం కలిగిన బహుజన చక్రవర్తిగా ఆయన చరిత్రలో నిలిచిపోయారని గుర్తుచేశారు. అణగారిన వర్గాలకు ఆత్మగౌరవాన్ని, సామాజిక న్యాయాన్ని అందించిన ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మోకుదెబ్బ జిల్లా ప్రధాన కార్యదర్శి దూడల వీరస్వామి గౌడ్, నాయకులు పగిడిపల్లి సతీష్ గౌడ్, మొరిగడి అశోక్, సారాజిపేట గౌడ సంఘం నాయకులు, జిల్లా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# పుస్తకాలే బాలల నిజమైన నేస్తాలు



**మోత్కూరు, ఏప్రిల్ 02 (వార్త వేదిక సూర్య ):** పుస్తకాలే పిల్లలకు నిజమైన నేస్తాలని పుస్తక పఠనం వల్ల నైతిక విలువలు పెంపొంది ఉత్తమ పౌరులుగా ఎదుగుతారని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవినేని అరవిందరాయుడు అన్నారు. గురువారం అంతర్జాతీయ బాలల పుస్తక దినోత్సవం సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడారు. విద్యార్థులు గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకొని పుస్తకాలను విరివిగా చదవాలని పుస్తక పఠనం ద్వారా ఏకాగ్రత జ్ఞాపకశక్తి భాషా నైపుణ్యం నైతిక విలువలు పెంపొందుతాయని తెలిపారు. కార్యక్రమంలో పలువురు విద్యార్థులు తాము చదివిన పుస్తకాలను సమీక్షించి తమదైన సొంత పదాలలో కథలు చెప్పి అబ్బురపరచారు. పుస్తక పఠనం ద్వారా తమలో కలిగిన మార్పులను తెలిపారు.. ఉపాధ్యాయులు పుస్తక పఠనం ద్వారా కలిగే లాభాలను వివరించారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పుస్తకాలను బహుమతులుగా అందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు టి.అంజయ్య ,లలితకుమారి తౌర్ర ఉప్పలయ్య సుధీర్ కుమార్ , మర్రి జయశ్రీ ,డి.స్వప్న , జె.రవికుమార్ ,వి.కవిత అశోక్ నర్సయ్య ,రేవతి ప్రణతి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



**మోత్కూరు, ఏప్రిల్ 02 (వార్త వేదిక సూర్య ),:** హనుమాన్ జయంతి సందర్భంగా గురువారం మోత్కూరు పట్టణంలో స్థానిక వ్యవసాయ మార్కెట్ నుండి అంబేద్కర్ చౌరస్తా, పాత బస్టాండ్ చెరువు కట్ట మీదుగా శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయం వరకు హనుమాన్ జయంతి ఉత్సవ నిర్వాహకులు భారీ ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ జయంతి ఉత్సవ నిర్వహకులు గోవర్ధన్ రెడ్డి, వెంకన్న మత్స్యగిరి రాజు , మహేందర్ ,సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

# దళిత బంధు నిధులు విడుదల చేయాలని ఎమ్మెల్యేకు వినతి



**మోత్కూరు, ఏప్రిల్ 02 (వార్తా వేదిక సూర్య ):** గత ప్రభుత్వ హాయంలో దళితులను అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో అప్పటి ప్రభుత్వం ప్రవేశపెట్టిన దళిత బంధు నిధులు ఎన్నికల కోడ్ కారణంగా ఆ నిధులు నిలిచిపోయాయని వెంటనే ఈ నిధులను విడుదల చేయాలని కోరుతూ గురువారం మోత్కూరు కు వచ్చిన తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ కు లబ్ధిదారులు వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఈ పథకానికి నిధులు వెంటనే విడుదల చేయాలని ఎమ్మెల్యే కోరగా ఆయన సానుకూలంగా స్పందించి ఉన్నత అధికారులతో మాట్లాడి నిధులు తొందర్లోనే విడుదల చేసే విధంగా కృషి చేసిన హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూరెళ్ళ రమేష్ దాసరి నరేష్ ,బి బిక్షం, పరశురాములు,, ఆనంద్, యాదగిరి రమేష్ ప్రవీణ్, నాగరాజు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఈ రహదారు లు నరకానికి నకలు

# రవాణా వ్యవస్థ లేక చదువులు ఆగం

- ఎమ్మెల్యే ఇచ్చిన హామీ నెరవేర్చా లి
- బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి నల్లబోతు మధు

**రామన్నపేట ఏప్రిల్ 2 (వార్తా వేదిక సూర్య) :** ఒక ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి రవాణా సౌకర్యం మెరుగుపడితే ఆ ప్రాంతా లు అభివృద్ధి చెందుతాయని నా నుడి తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమా ఫోటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఇలాఖ ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలోగల యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం లో రహదారులు గుంతలపడి కంకర తేలి పూర్తిస్థాయిలో విధ్వంసం అయి రవాణా వ్యవస్థ లేక ఈ దారు లు నరకానికి నకలుగా మారాయి . రామన్నపేట





మండల కేంద్రం నుంచి అమ్మనబోలు రోడ్డులో గల ఈ తుర్కపల్లి సూరారం బాచుప్పల ఏన్నారం రంగమ్మగూడెం కుంకుడు పాముల, పలివాడా కొత్తగూడెం మునిపంపుల దుబ్బాక, గ్రామాల రోడ్లు పాలకుల నిర్లక్ష్యం, అధికారుల అలసత్వంతో పూర్తిగా ధ్వంసం అయి ఉన్నాయి. ఈ రోడ్లపై ద్విచక్ర వాహనాలు ఆటోలలో వృద్ధులు గర్భిణి స్త్రీలు, చిన్నపిల్లలు ప్రయాణం చేస్తే కడుపులో పేగులు నోట్లో కి వస్తున్నాయని, ఈ రోడ్లపై ప్రయాణం చేస్తే వెన్నుపూస కదిలి నడుము లు విరిగే పరిస్థితి ఉందని ఆయా గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు..

**రవాణా వ్యవస్థ లేక చదువులు ఆగం**

సూరారం బాచుప్పల ఏ న్నారం రంగమ్మగూడెం కుంకుడు పాముల, పలివాడా కొత్తగూడెం మునిపంపుల దుబ్బాక, గ్రామాలకు రవాణా వ్యవస్థ లేకపోవడం తో ఆయా గ్రామాల విద్యార్థులు ఉన్నత చదువులకు దూరమవుతున్నారు. పదవ తరగతి వరకు చదువుకొని ఆపై చదువుల కోసం రామన్నపేట నార్కట్ పల్లి ,నల్లగొండ ప్రాంతాలకు వెళ్లేందుకు ఆర్టీసీ బస్సు సౌకర్యం, ప్రైవేటు వాహనాలు లేకపోవడంతో ఈ గ్రామాల విద్యార్థు లు చదువులకు దూరం కావాల్సిన పరిస్థితి ఏర్పడిందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అత్యాధునిక మారుతున్న కాలంలో సైతం ఈ గ్రామాలకు రవాణా సౌకర్యం లేకపోవడం శాపం గా మారిందని ఆవేదన



వ్యక్తం చేస్తున్నారు.

**ఎమ్మెల్యే ఇచ్చిన హామీ నెరవేర్చాలి**

**- బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి నల్లబోతు మధు**

2023వ సంవత్సరంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా అధికార పార్టీ ఎమ్మెల్యే ప్రస్తుత ప్రభుత్వ విప్ వేముల వీరేశం ఇచ్చిన హామీ ప్రకారం ప్రతి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పిస్తాం, రవాణా వ్యవస్థను మెరుగుపరచాలి . ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రజా పాలనలో మహాలక్ష్మి పథకాన్ని అన్ని గ్రామాల మహిళలకు అందే విధంగా బస్సులు నడపాలి.

# విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో హనుమాన్ విజయ యాత్ర



**(యాదాద్రి భువనగిరి బ్యూరో ), ఏప్రిల్ 2 (వార్త వేదిక సూర్యా):** విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో భువనగిరి పట్టణంలో వీర హనుమాన్ విజయ యాత్ర ర్యాలీ పెరుమాండ్ల హనుమాన్ దేవాలయం వద్ద యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పీ అక్షాంశ్ యాదవ్ పూజలు నిర్వహించి కాషాయ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. అంగరంగ వైభవంగా భువనగిరి పురవీధుల గుండా రామనామ స్మరణతో హనుమంతునీ జయ జయ నినాదాలతో ముందుకు సాగింది. ఈ కార్యక్రమంలో ఆర్ వాయిస్ జర్నలిస్ట్ నవత ముఖ్య వక్తగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గడప లోపలే కులం. గడప దాటితే హిందువులం. అనే నినాదంతో హిందువులు ఐకమత్యంగా ఉండి దేశ విచ్చిన్నకర శక్తులతో ధర్మ వ్యతిరేకులతో పోరాటం చేస్తూ శివాజీ వారసత్వాన్ని ఝాన్సీ లక్ష్మి వీరత్వాన్ని ముందుకు తీసుకువెళ్లాలని యువతకు పిలుపునిచ్చారు. హనుమంతుని భక్తునిగా ధర్మరక్షణలో స్త్రీ రక్షణలో గోరక్షణలో పాల్గొని హిందువుగా జీవించాలని. అన్నారు. ఈ



కార్యక్రమంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాజీ ఎంపీ బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు బూర నర్సయ్య గౌడ్ బిజెపి రాష్ట్ర నాయకులు గూడూరు నారాయణరెడ్డి,మున్సిపల్ చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్ వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజుల వెంకటేశ్వర్లు ఆర్ఎస్ఎస్ విభాగ్ కార్యవాహ తాడెం పాండు బిజెపి జిల్లా అధ్యక్షులు పూట్కూరి అశోక్ ఆభూతుల కిరణ్ కుమార్ విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు రాఘవేందర్,కార్య అధ్యక్షులు పోలా శ్రీనివాస్ జిల్లా కార్యదర్శి గీస ఆనంద్, ఉపాధ్యక్షులు చుక్కల శ్రీశైలం కోశాధికారి చామ రవీందర్ లీగల్ సెల్ కన్వీనర్ సెల్వేరు వేణు పట్టణ అధ్యక్షులు కందికొండ సహదేవ్ వల్లభోజు సతీష్ బజరంగ్ దళ్ జిల్లా కన్వీనర్ బింగి భరత్ కుమార్ జిల్లా గోరక్ష ప్రముఖ్ నమిలే నవీన్ పట్టణ కన్వీనర్ జడల అక్షయ్ పొన్నాల వినయ్ సూర్వి శ్రీనివాస్ రాకేష్ అరుణ్ పూస శ్రీనివాస్ వివిధ కౌన్సిలర్లు మాజీ కౌన్సిలర్లు హిందూ సంఘాల ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# శాఖా గ్రంథాలయం అభివృద్ధికి నిరంతరం కృషి




**మోత్కూరు, ఏప్రిల్ 02 ,(వార్తా వేదిక సూర్య ):** శాఖా గ్రంథాలయ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ అన్నారు. గురువారం మోత్కూరు చైర్మెన్ బాధ్యతలు పదవి బాధ్యతలు స్వీకరణ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ మోత్కూరు శాఖ గ్రంథాలయం దినదిన అభివృద్ధి చెందే విధంగా నూతన చైర్మన్ కృషి చేయాలని కోరారు. అనంతరం చైర్మన్ బాధ్యతలు స్వీకరించిన కోమటి మత్స్యగిరి ని ఎమ్మెల్యే అభినందించారు. ఈ సందర్భంగా రూ10 లక్షలతో నిర్మించిన అదనపు భవనాన్ని ఆయన రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం స్వప్న, వైస్ చైర్మన్ పల్లెర్ల వెంకన్న, గ్రంథాలయ పాలకులు మధుసూదన్ రెడ్డి, ఇంచార్జి చిలకమర్రి బాబు చారి, స్థానికులు గుండగోని రామచంద్రుగౌడ్, పేలపూడి వెంకటేశ్వర్లు కందుల విక్రాంత్, బయ్యాని రాజు , అవిశెట్టి అవిలిమల్లు, మందుల సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# మురళీధర్ రెడ్డి కి ఆత్మీయ సన్మానం



**మోత్కూరు, , ఏప్రిల్ 02 (వార్తా వేదిక సూర్య ):** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఇటీవల నియమితులైన తుమ్మల మురళీధర్ రెడ్డి ని గురువారం భాజపా పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఆయనను ఆత్మీయ సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో భాజపా జిల్లా కోశాధికారి గుజ్జ సోమ నర్సయ్య, జిల్లా నాయకులు గౌరు శ్రీనివాస్ ఏనుగు జితేందర్ రెడ్డి, పట్టణ మాజీ అధ్యక్షులు పోచం సోమయ్య దశరథ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రేలాపనలు మానుకో

- ఎండి జహంగీర్ సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు

**యాదాద్రి భువనగిరి, ఏప్రిల్ 2 (వార్తా వేదిక సూర్య)** కేరళ రాష్ట్రంలో జరుగుతున్న ఎన్నికలలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రచారంలో భాగంగా భారతదేశంలోని ఆదర్శవంతమైన పరిపాలన అందిస్తున్న కేరళ వామపక్ష ప్రభుత్వం పై రాష్ట్ర ముఖ్యమంత్రి పై అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి జహంగీర్ అన్నారు. కేరళ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటలను ఖండిస్తూ గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా సిపిఎం కార్యాలయం నుండి పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రాజకీయ విలువలు తప్పి మాట్లాడుతున్నారని, మతోన్మాద బిజెపిని తీవ్రంగా వ్యతిరేకిస్తూ రాష్ట్రాల హక్కులకై పోరాడుతూ అత్యంత పేదరికాన్ని నిర్మూలించి దేశంలోనే ఉత్తమ పాలన అందిస్తున్న వామపక్ష ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రిని బీజేపీ కి అంటగడుతూ మాట్లాడడం పూర్తిగా అసంబద్ధమని వారు అన్నారు. కమ్యూనిస్టులతో పెట్టుకుంటే మీ మనుగడకే ప్రమాదం అని వారు అన్నారు. గత మున్సిపల్ ఎన్నికల్లో కేరళ రాష్ట్రంలో కాంగ్రెస్ బిజెపి లోపాయకర పొత్తులు పెట్టుకొని పోటీ చేసిన విషయం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రికి తెలియదా అని ప్రశ్నించారు. ఎల్ డి ఎఫ్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ బిజెపి లోపాయకార ఒప్పందాలు కుదుర్చుకొని పనిచేసిన సందర్భాలు అనేకం ఉన్నాయని ఇది తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కి కనబడడం లేదా అని వారు అన్నారు. కేరళ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమ ంత్రి మాట్లాడిన మాటలను వామపక్షవాదులు ప్రజాతంత్ర వాదులు మేధావులు ప్రతి ఒక్కరు ఖండించాలని వారు అన్నారు.



# విద్యుత్ ఆర్టిసన్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్

- తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయిస్ జేఏసీ

**సంగారెడ్డి, ఏప్రిల్ 2(వార్తా వేదిక సూర్య )** విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న ఆర్టిసన్, అన్ మ్యాన్డ్ మరియు పీస్ రేటు కార్మికుల సమస్యల సాధనకై తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు భవిష్యత్తు కార్యాచరణలో భాగంగా సంగారెడ్డి సర్కిల్ కార్యాలయం ఎదుట ధర్నా మరియు వంటవార్పు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జేఏసీ రాష్ట్ర నాయకులు ప్రశాంత్ హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ సంస్థలలో గత 30--35 సంవత్సరాలుగా నమ్మకంగా సేవలు అందిస్తున్న కార్మికులను గత ప్రభుత్వం రెగ్యులరైజ్ చేస్తామని హామీ ఇచ్చినా, పూర్తి స్థాయిలో అమలు చేయలేదని తెలిపారు. రెగ్యులర్ ఉద్యోగులకు కల్పిస్తున్న సదుపాయాలు, వసతులు ఇవ్వకుండా సవతి తల్లి ప్రేమ చూపుతున్నారని విమర్శించారు. ఒకే సంస్థలో రెండు రకాల సర్వీస్ రూల్స్ అమలు చేయడం వల్ల కార్మికులు గత ఎనిమిది సంవత్సరాలుగా నిరసనలు, పోరాటాలు చేస్తూ తమ సమస్యలను ప్రభుత్వం మరియు యాజమాన్యాల దృష్టికి తీసుకువెళ్లారని తెలిపారు. విద్యార్హత ఆధారంగా ఆర్టిజన్లను రెగ్యులర్ పోస్టుల్లోకి మార్చాలని, ఒకే సంస్థలో ఒకే సర్వీస్ రూల్స్‌గా ఏపీ ఏసీబీ సర్వీస్ రూల్స్ అమలు చేయాలని ప్రధాన డిమాండ్‌గా అన్ని సంఘాలు యాజమాన్యాలకు లిఖితపూర్వకంగా తెలియజేశాయని చెప్పారు. విద్యుత్ సంస్థల యాజమాన్యాలు స్పందించకపోవడంతో టీవీఏఈ జేఏసీ ఆధ్వర్యంలో యాజమాన్యాలకు డిమాండ్ నోటీసు అందజేయడం జరిగింది. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు జేఏసీగా గా ఏర్పడి పోరాటం కొనసాగిస్తున్నామని తెలిపారు. ఇప్పటికైనా విద్యుత్ సంస్థల యాజమాన్యాలు మరియు ప్రభుత్వం స్పందించి ఆర్టిజన్ ఉద్యోగులను పూర్తి స్థాయిలో రెగ్యులరైజ్ చేసి, రెగ్యులర్ ఉద్యోగులకు అందిస్తున్న అన్ని సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ముందుగా ప్రకటించిన విధంగా ఈ నెల 7వ తేదీన 20 వేల మంది విద్యుత్ కార్మికులతో వరంగల్‌లోని టీజీఎన్పిడిసిఎల్ ప్రధాన కార్యాలయం ఎదుట మహా ధర్నా నిర్వహించి, తదుపరి రోజు నుండి నిరవధిక సమ్మె చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో × ఐ ఎన్ టి యు సి 327 రాష్ట్ర కార్యదర్శి శ్రీ భోపాల్ రెడ్డి, టీవీ ఏఈ జెఏసి రాష్ట్ర ఖజాంచి ప్రశాంత్, జిల్లా నాయకులు దుర్గా నాయక్ , సాదుల్ హుస్సేన్ , రవీందర్,సుధాకర్,శివ, ప్రదీప్ మరియు శివరాజ్ సంగారెడ్డి డివిజన్ నుండి; మురళి మోహన్ , ఫిరోజ్ జోగిపేట్ డివిజన్ నుండి; రంజిత్ , రాజేందర్, సుధాకర్ పటాన్‌చెరు డివిజన్ నుండి; మరియు భూపాల్ రెడ్డి, గోపీ, సంతోష్ కుమార్ , కృష్ణ ,నర్సింలు జహీరాబాద్ డివిజన్ నుండి పాల్గొన్నారు. మొత్తం 600 మందికి పైగా ఆర్టిజన్లు హాజరయ్యారు.



యాదాద్రి భువనగిరి
వార్త వేదిక సూర్య
సంపుటి : 1 సంచిక : 307
యాదాద్రి భువనగిరి
శుక్రవారం, ఏప్రిల్ 3, 2026

# ఇసుక సరఫరా ఆన్లైన్ ద్వారానే జరగాలి

▸▸ కలెక్టర్ అనురాగ్ జయంతి



**(యాదాద్రి భువనగిరి బ్యూరో), ఏప్రిల్ 2 (వార్తా వేదిక సూర్య)** జిల్లాలో ఇసుక సరఫరా పూర్తి గా ఆన్లైన్ ద్వారానే చేపట్టాలని జిల్లా, కలెక్టర్ అనురాగ్ జయంతి, సంబంధిత అధికారులకు సూచించారు.గురువారం రోజు కలెక్టరేట్, వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లాలో ఇసుక సరఫరా, వినియోగం తదితర అంశాలపై ఎస్పీ అక్షాంక్ష్ యాదవ్, రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి తో కలిసి మైన్స్ శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లాస్థాయి సాండ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల అవసరాల కోసం మరియు ప్రభుత్వ అవసరాల కోసం అవసరమైన ఇసుక ను పూర్తి గా ఆన్లైన్ విధానం లోనే చేసుకొని పొందే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఇసుక అక్రమ రవాణా ను అరికట్టేందుకు మ్యానువల్ విధానానికి స్వస్తి పలుకుతూ జిల్లా లో పూర్తిగా ఆన్లైన్ ద్వారా ఇసుక రవాణా జరిగేలా మన ఇసుక వాహనం ఆన్లైన్ బుకింగ్ విధానాన్ని అమలు చేయడం జరుగుతోందన్నారు. దీనివల్ల ఇసుక అక్రమ రవాణాకు ఆస్కారం ఉండదని అన్నారు.

ఇసుక రీచ్‌ల వద్ద నియమ నిబంధనలు కచ్చితంగా పాటించడంతో పాటు అక్రమ రవాణా ను పూర్తిగా అరికట్టాలని ఆదేశించారు.

ప్రజలకు పారదర్శకంగా ఇసుక అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. అలాగే, ఆన్లైన్ బుకింగ్ వ్యవస్థను సమర్థవంతంగా అమలు చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు.ఇసుక నిర్వహణను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని పేర్కొన్నారు. మండల తాసిల్దార్లు, గ్రామపంచాయతీ అధికారులు ఆన్లైన్ ద్వారా ఇసుకను బుక్ చేసుకోవాలని గ్రామ ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు .ఈ సమావేశంలో రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణా రెడ్డి, శేఖర్ రెడ్డి,అసిస్టెంట్ డైరెక్టర్ మైనింగ్ రవికుమార్, జిల్లా పంచాయతీ అధికారి విష్ణువర్ధన్ రెడ్డి, ట్రాన్స్పోర్ట్ అధికారి సాయి కృష్ణ,సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సర్వాయి పాపన్న త్యాగస్ఫూర్తి యువతకు ఆదర్శం

- జిల్లా రెవెన్యూ అధికారి జయమ్మ



**(యాదాద్రి భువనగిరి బ్యూరో), ఏప్రిల్ 2 (వార్తా వేదిక సూర్య)** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ త్యాగస్ఫూర్తి నేటి యువతకు ఆదర్శమని జిల్లా రెవెన్యూ అధికారి జయమ్మ అన్నారు. గురువారం, జిల్లా కలెక్టరేట్ సమావేశా మందిరంలో వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జయమ్మ పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ..పాపన్న గౌడ్ జీవితం నేటి యువతకు స్ఫూర్తిదాయకమని అన్నారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని సూచించారు. సమాజంలో మంచి విలువలు , త్యాగస్ఫూర్తిని పెంపొందించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి సాహితి, జిల్లా ట్రెజరీ అధికారి సంపూర్ణ, కలెక్టరేట్ ఏ.ఓ అంజన్ రెడ్డి, సబ్ ట్రెజరీ అధికారి ప్రతిమగౌడ్, కుల సంఘ నాయకులు , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు స్కూల్ బ్యాగ్ ల పంపిణి



**యాదగిరిగుట్ట ఏప్రిల్ 2 ( వార్త వేదిక సూర్య ) :** యాదగిరిగుట్ట మున్సిపల్ పరిధిలోని కొత్త గుండ్లపల్లి గ్రామంలో కంబాల సాయితేజ యాదవ్ పుట్టినరోజు సందర్భంగా కొత్త గుండ్లపల్లి ప్రాథమిక పాఠశాల లో స్కూల్ విద్యార్థుల కు స్కూల్ బ్యాగ్ లు పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట మున్సిపల్ ఛైర్ పర్సన్ గుండ్లపల్లి వాణి భరత్ గౌడ్, 7,8 వార్డ్ కౌన్సిలర్ లు పెలిమెల్లి లావణ్య శ్రీధర్ గౌడ్,పేరబోయిన సత్యనారాయణ యాదవ్, స్కూల్ ఎస్ఎంసి ఛైర్ పర్సన్ కంబాల నవనీత,హెడ్మాస్టర్ వెంకన్న మరియు టీచర్ వాణి , కంబాల జహంగీర్,పాండు, పెరబోయిన మహేందర్, బండి అనిల్,బండ రాజు, ముక్కర్ల రాజు, కంబాల నరసింహ, గ్రామ యువత ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

## మోత్కూరు సింగిల్ విండోలో మద్యం సేవించిన ఘటనపై డీసీవో విచారణ



**మోత్కూరు, ఏప్రిల్ 02 (వార్తా వేదిక సూర్య ):** మోత్కూరు సింగిల్ విండోలో సిబ్బంది మద్యం సేవించిన ఘటనపై యాదాద్రి డీసీవో మురళీరమణ గురువారం విచారణ జరిపారు. కార్యాలయంలోని ఛైర్మన్ చాంబర్ లోనే సిబ్బంది మద్యం తాగడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేసి ఉద్యోగులను తీవ్రంగా మందలించారు. ఘటనపై సంఘం సీఈవో వరలక్ష్మి, సిబ్బందిని వివరణ కోరినట్టు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ నలుగురు సిబ్బంది ఛైర్మన్ చాంబర్ లోనే మద్యం తాగింది వాస్తవమేనని, దానిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు.

### జిల్లాలో ధాన్యం కొనుగోలుకు 175 సెంటర్లు ఏర్పాటు

యాదాద్రి జిల్లాలో యాసంగిలో ధాన్యం కొనుగోలుకు సింగిల్ విండోల ఆధ్వర్యంలో 175 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని డీసీవో మురళీరమణ తెలిపారు. ధాన్యం కొనుగోలు సెంటర్ కోసం గురువారం ఆయన మోత్కూర్ వ్యవసాయ మార్కెట్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 6 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని వ్యవసాయశాఖ అధికారులు అంచనా వేస్తున్నారని, సుమారు 4 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. అవసరమైన గన్నీ సంచులు కూడా అందుబాటులో ఉన్నాయని, వారం రోజుల్లో జిల్లాలో ధాన్యం సెంటర్లు తెరిచి కొనుగోలు ప్రారంభిస్తామన్నారు. మోత్కూర్ మండలంలో మోత్కూర్ వ్యవసాయ మార్కెట్, దత్తప్పగూడెం, అనాజీపురం, పొడిచేడు, ఖప్రాయపల్లి, రహీంఖాన్ పేటలో కొనుగోలు సెంటర్లు ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ రిజిస్ట్రార్ రాంనర్సయ్య, సీనియర్ ఇన్స్ స్పెక్టర్ శ్యామ్, సంఘం సీఈవో వరలక్ష్మి ఆయన వెంట ఉన్నారు.

## కాటేపల్లిలో ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక , గ్రామసభ



**మోటకొండూర్, ఏప్రిల్ 2 (వార్త వేధిక సూర్య) :** కాటేపల్లి గ్రామపంచాయతి సర్పంచ్ పచ్చిమట్ల జయమ్మ మదర్ గౌడ్ అధ్యక్షతన "ప్రజా పాలన – ప్రగతి ప్రణాలిక" 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక లో భాగంగా ప్రజల భాగస్వాయం పెంపు, ప్రభుత్వ పథకాల పై చర్చ మరియు పారదర్శకత పెంపు, లబ్దిదారుల అభిప్రాయాల సేకరణ, గ్రామ అభివృద్ధి అవసరాల గుర్తింపు, గ్రామ సమస్యల గుర్తింపు మరియు పరిష్కారాల పై గ్రామసభ నిర్వహించరు. తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయాన్ని లాభసాటిగా చేయుటకు, రైతు భరోసా పథకం ద్వారా గ్రామ పంచాయతీ లో 726 రైతులు లబ్ది పొందినారు అని, దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న ఆహార భద్రత (రేషన్) కార్డుల జారి పంచాయతీ లో 102 మంది లబ్ది పొందినారు, ప్రజపాలన లో ఇందిరమ్మ ఇండ్లకు దరఖాస్తు చేసుకున్నా వారికి ఇందిరమ్మ మొబైల్ అప్ ద్వారా నిర్ణయించిన విధి విధానాల ద్వారా 22 ఇందిరమ్మ ఇండ్లు మంజూరీ చేయుటకు గాను గ్రామ సభలను నిర్వహించి, గ్రామసభల ద్వారా లబ్దిదారులను ఎంపిక చేయడం జరిగిందని సర్పంచ్ తెలిపారు. వివిధ రకాలైన ప్రభుత్వ సంక్షేమ పథకాలను కాటేపల్లిలో విజయవంతంగా అమలు చేస్తున్నామని సర్పంచ్ అన్నారు. గృహ జ్యోతి (200 యూనిట్స్ వరకు ఉచిత విద్యుత్) సౌకర్యం తో కాటేపల్లిలో 367 మంది లబ్ది పొందినారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పచ్చిమట్ల జయమ్మ మదర్ గౌడ్, ఉపసర్పంచ్ వల్లాల పుష్పలత వెంకటేష్ యాదవ్, వార్డు సభ్యులు , పంచాయతీ కార్యదర్శి, సంబంధిత శాఖ అధికారులు ( లైన్ డిపార్ట్మెంట్ అధికారులు), గ్రామపెద్దలు, స్వయం సహాయక సంఘాల (హెచ్+) సభ్యులు, యువత, రైతులు, మహిళా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు మరియు పథక లబ్దిదారులు పాల్గొనడం జరిగింది.

## అర్హులైన అందరికీ సంక్షేమ పథకాలు



**యాదగిరిగుట్ట ఏప్రిల్ 2 ( వార్త వేదిక సూర్య ) :** అర్హులైన అందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయి అని నాలుగో వార్డ్ కౌన్సిలర్ కాటబత్తిని స్వప్న ఆంజనేయులు అన్నారు. తెలంగాణా ప్రభుత్వం చేపడుతున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం లో భాగంగా యాదగిరిగుట్ట మున్సిపాలిటీ పరిధిలో ని 4 వార్డు లో ప్రజా పాలన లో అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు పెన్షన్ లు, ఇందిరమ్మ ఇండ్లు, గృహ జ్యోతి, గృహ లక్ష్మి పథకలు అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారులకు అందుతుందన్నారు. నాలుగో వార్డ్ లో ప్రజల నుండి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అందులో భాగంగా కోతులు, పందులు, కుక్కల బెడద, నూతన డ్రైనేజీలు శిథిలావ్యవస్థలో ఉన్న ఇండ్లను తొలగించుట, నూతన సిసి రోడ్లు, ఆసరా పింఛన్లు, రేషన్ కార్డుల గురించి సభలో చర్చించారు. ఈ కార్యక్రమంలో ములుగు శ్రీరాములు, నాగేందర్, ములుగు నరసింహ, పుల్గం విజయ్, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ జయంతి సందర్భంగా భక్తులకు జ్యూస్ పంపిణి

- వేదన్య పాఠశాల యాజమాన్యం




**సంగారెడ్డి, ఏప్రిల్ 2, ( వార్త వేదిక సూర్య ) :**సంగారెడ్డి పట్టణంలో హనుమాన్ జయంతి వేడుకలను పట్టణ ప్రజలు, విద్యా సంస్థలు ఘనంగా నిర్వహించారు. స్థానిక వేదన్య పాఠశాల, ఎస్ వి ఎస్ గ్రూప్ ఆఫ్ స్కూల్ యాజమాన్యం ఉత్సవాల సందర్భంగా భక్తులకు పేదలకు ఉచితంగా జ్యూస్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠ శాల యాజమాన్యం మాట్లాడు తూ.. పవిత్రమైన రోజును పురస్కరించుకొని సామాజిక బాధ్యతను చాటేలా కార్యక్రమాలను నిర్వహించడం జరిగింద న్నారు. బాటసారిలకు పట్టణ ప్రజలకు ఎండ వేడి నుంచి ఉపశమనం కలిగించే చల్లని పండ్ల రసాలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా పట్టణ ప్రజలకు విద్యాసంస్థ తరపున హనుమాన్ జయంతి శుభాకాంక్ష లు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం పాల్గొన్నారు.

## రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రి సమస్యలు పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ కు సిపిఎం వినతి



**రామన్నపేట,ఏప్రిల్ 2 (వార్త వేధిక సూర్య) :** శిధిలావస్థకు చేరి ప్రమాదపు అంచుల్లో ఉన్న రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రికి నిధులు కేటాయించి నూతన భవనం నిర్మించాలని, ఎలాంటి అనుమతులు లేకుండా ఆదాని సిమెంట్ పరిశ్రమ ప్రతిపాదిత స్థలంలో అక్రమ పనులను నిలిపివేయాలని సిపిఎం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి కి వినతి పత్రం అందించడం జరిగింది. రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రి ఆకస్మిక తనిఖీకి వచ్చిన జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం ఇచ్చి సిపిఎం జిల్లా కార్యదర్శి వరద సభ్యుడు జల్లెల పెంటయ్య మాట్లాడుతూ రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రి గత 50 సంవత్సరాల క్రితం నిర్మాణం చేసి ప్రస్తుతం శిథిలావస్థకు చేరి పెచ్చులుడుతుందని. ఎప్పుడు కూలుతుందో తెలియని ప్రమాదపు అంచుల్లో ఉన్నదని వెంటనే నూతన భవనానికి 40 కోట్ల రూపాయలు మంజూరు చేసి వంద పడకల ఆసుపత్రిగా చేయాలని ఆసుపత్రిలో కనీస మౌలిక సదుపాయాలు కల్పించి ఈ ప్రాంతంలో ఉన్న పేదలందరికీ నాణ్యమైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. అనేక సార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన పెడచెవిన పెట్టడం జరుగుతుందని అన్నారు.రామన్నపేట అంబుజా అదాని సిమెంట్ పరిశ్రమ నెలకొల్పవద్దని ప్రజాభిప్రాయ సేకరణలో ప్రజలంతా ముక్త కంఠంగా వ్యతిరేకించిగా ఇప్పుడు ఎలాంటి అనుమతులు లేకుండా బారీ యంత్రాలతో అడ్డదారిలో పనులు చేస్తున్నారని ఆ పనులను అడ్డుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటి సభ్యులు బల్గురి అంజయ్య,మండల కమిటి సభ్యులు, మండల కార్యదర్శివర్గ సభ్యులు కందుల హనుమంతు, గన్నెబోయిన విజయభాస్కర్, గోరిగే సోములు, డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు శానగొండ రాము, జల్లెల మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి



**మోత్కూరు, ఏప్రిల్ 02 (వార్తా వేదిక సూర్య ):** బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం శ్రమించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయ చదనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ పిలుపునిచ్చారు. గురువారం సర్దార్ సర్వాయి పాపన్న 316వ వర్ధంతి సందర్భంగా సర్దార్ సర్వాయి పాపన్న కమిటీ ఆధ్వర్యంలో మోత్కూరులో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పేద ప్రజల కోసం 16వ శతాబ్దంలోనే భూస్వాములకు పెత్తందారులకు వ్యతిరేకంగా సర్దార్ సర్వాయి పాపన్న ఎన్నో పోరాటాలు నిర్వహించారని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం స్వప్న సోమ నర్సయ్య, వైస్ చైర్మెన్ పల్లెర్ల వెంకన్న, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ నూనె ముంతల విమల వెంకటేశ్వర్లు, సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహం కమిటీ మండల అధ్యక్షులు రాచకొండ బాలరాజు గౌడ్, కౌన్సిలర్లు గనగాని శైలజ , కారుపోతుల వెంకన్న, రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షులు గుర్రం లక్ష్మి నరసింహ రెడ్డి, పిఎసిఎస్ మాజీ చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, యూత్ కాంగ్రెస్ జిల్లా మాజీ కార్యదర్శి మందుల సురేష్, మాజీ కౌన్సిలర్ బొడ్డుపల్లి కళ్యాణ్ చక్రవర్తి, మాజీ కోఆప్షన్ సభ్యులు గనగాని నర్సయ్య మాజీ ఎంపిటిసి లెంకల వేణు, స్థానిక నాయకులు కారుపోతుల శ్రీనివాస్,పల్లపు సమ్మయ్య, బందెల రవి తొంట యాదగిరి తదితరులు పాల్గొన్నారు.







Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305,** Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**